ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 27 మే 2024 | సంపుటి: 17 | సంచిక: 76 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:42 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఇజ్రాయిల్‌పై హమాస్ భారీ క్షిపణి దాడి



హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయిల్‌పై భారీగా మిస్సైల్ దాడికి పాల్పడ్డారు. హమాస్ సాయుధ విభాగం అల్ ఖస్సామ్ బ్రిగేడ్స్ ఆదివారం ఇజ్రాయిల్ వాణిజ్య రాజధాని టెల్ అవీవ్ లక్ష్యంగా క్షిపణి దాడి ప్రారంభించింది. ఇజ్రాయిల్ సైన్యం సెంట్రల్ సిటీలోని సైరన్‌లను మోగించింది, రాకెట్లు మిగతా 2లో..

## గుట్కా తయారీ, అమ్మకానికి నిషేదం

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



తెలంగాణలో 2023 డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ఆరోగ్య శ్రీ సేవల విలువను రూ.10లక్షలకు పెంచేసింది. అలాగే యువతపై ప్రభావం చూపుతున్న డ్రగ్స్, గంజాయిపై ఇప్పటికే ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో గుట్కా తయారీ, అమ్మకాన్ని నిషేదిస్తూ.. ప్రభుత్వం సంచలన నిర్ణయం మిగతా 2లో..




## ఐపీఎల్ టైటిల్ కోల్‌కతాదే..

### ఫైనల్ లో చిత్తుగా ఓడిన హైదరాబాద్..!

ఐపీఎల్ 17వ సీజన్ ఫైనల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయఢంకా మోగించింది. ఈ సీజన్‌లో లీగ్ దశలో అద్భుతాలు నమోదు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు.. చివరి ఫైట్ లో మాత్రం బొక్క బోర్లా పడింది. టైటిల్ పోరులో ప్రత్యర్థి జట్టుపై పరుగుల సునామీ సృష్టిస్తుందని భావిస్తే.. అందుకు భిన్నంగా పేకమేడలా కుప్పకూలింది. కేకేఆర్ బౌలర్ల ధాటికి హైదరాబాద్ బ్యాటర్లందరూ చేతులెత్తేశారు. చెన్నై వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో హైదరాబాద్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చిత్తుగా ఓడించింది. హైదరాబాద్ నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని ఆ జట్టు కేవలం 10.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో కోల్‌కతా ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఎంతో రసవత్తరంగా సాగిన సీజన్ ఫైనల్ మాత్రం అత్యంత ఏకపక్షంగా సాగింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన కోల్‌కతా సునాయాసంగా విజయం సాధించింది. లక్ష్య ఛేధనలో సునీల్ నరైన్ (6) విఫలమైనా.. వెంకటేశ్ అయ్యర్ (52) హాఫ్ సెంచరీ బాదాడు. రెహ్మనుల్లా గుర్బాజ్ (39) రాణించాడు. మిగతా 12లో..

# నేడే ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### ఓటు హక్కు వినియోగించుకోనున్న 4.63 లక్షల మంది పట్టభద్రులు

తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక తుది అంకానికి చేరుకుంది. ప్రచారానికి గడువు ముగియడంతో ఇక అందరి దృష్టి పోలింగ్‌పై పడింది. మే 27వ తేదీన ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం నాలుగింటికి ముగియనుంది. పోలింగ్ కోసం ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. జిల్లాల కేంద్రాల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తున్నారు. పోలింగ్ రోజు ఉదయం 6 నుంచి రాత్రి 8గంటల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. 48 గంటలపాటు వైన్ షాపులు బంద్ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 52మంది బరిలో ఉన్నారు. జంబో బ్యాలెట్ పేపర్‌తో పోలింగ్ నిర్వహించనున్నారు ఎన్నికల అధికారులు. మొత్తం 4లక్షల 63వేల 839 మంది ఓటర్లు ఉండగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406మంది, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షా 23వేల 985, ఉమ్మడి నల్గొండ జిల్లాలో మిగతా 2లో..



### రాష్ట్రంలోని పలు జిల్లాల్లో

# వర్ష బీభత్సం

### వర్షానికి భీకర గాలులు తోడు..

### అనేకచోట్ల నేలకూలిన చెట్లు, విద్యుత్తు స్తంభాలు

### రాష్ట్ర వ్యాప్తంగా గాలివానకు 14 మంది మృతి

### నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం..

### రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి

### హైదరబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం



రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం వర్షం బీభత్సం సృష్టించింది. భారీగా వీచిన ఈదురు గాలులకు తోడు వర్షం కురవడంతో చాలాచోట్ల ఇండ్ల పైకప్పులు ఎగిరిపోవడంతోపాటు, గోడలు కూలాయి. అనేకచోట్ల చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. ఫలితంగా 14 మంది మరణించారు. ఒక్క నాగర్‌కర్నూల్ జిల్లాలోనే ఎనిమిది మంది మిగతా 2లో..

### పౌర సరఫరాల శాఖలో భారీ స్కామ్

# 1100 కోట్ల కుంభకోణం

### 50రోజుల్లోనే 1100 కోట్ల భారీ కుంభకోణం

### గ్లోబల్ టెండర్లు పిలవడం వెనుక భారీ అవినీతి

### మిల్లర్ల నుంచి 700 కోట్లు వసూలు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణ

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం




పౌర సరఫరాల శాఖలో భారీ స్కామ్ జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 50రోజుల్లోనే 1100 కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 35లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు గ్లోబల్ టెండర్లు పిలవడం వెనుక భారీ అవినీతి దాగుందన్నారు. ధాన్యానికి 2,232 రూపాయలు చెల్లించాలని మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. మనీ ల్యాండరింగ్ ద్వారా మిల్లర్ల నుంచి 700 కోట్లు వసూలు చేస్తున్నారన్నారు కేటీఆర్. 15 రోజుల కిందట ఈ కుంభకోణాన్ని బీఆర్ఎస్ పార్టీ బయటపెట్టిందని, అయినా ఇప్పటిదాకా కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ స్పందించలేదని మండిపడ్డారు. తాము లేవనెత్తిన ఏ ప్రశ్నకూ సమాధానం చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ప్రభువులకు కప్పం కట్టేందుకు తెలంగాణలోని సామంత రాజులు ‘గల్లిమే లూటో.. ఢిల్లీలో భాటో’ అన్నట్టు భారీ కుంభకోణాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే కుంభకోణాల కుంభమేళా అని వ్యాఖ్యానించారు. ఇప్పటికే రాష్ట్రంలో బీ ట్యాక్స్, ఆర్ఆర్ ట్యాక్స్, యూ ట్యాక్స్‌లు రాజ్యమేలుతున్నాయని అన్నారు. సివిల్ సైప్లై శాఖ ద్వారా జరుగుతున్న ఈ కుంభకోణంలో సీఎం కార్యాలయంతో పాటు ఢిల్లీ పెద్దల ప్రమేయం కూడా ఉన్నదని ఆరోపించారు. ధాన్యం సేకరణపై దృష్టిపెట్టకుండా సేకరించిన ధాన్యంపై కన్ను వేసి ఈ సాంకి, అవినీతి చీకటి దందాకు తెరలేపారని వెల్లడించారు. రూ.1,100 కోట్ల కుంభకోణానికి సంబంధించి జనవరి 25న కమిటీ వేసి, అదే రోజున కమిటీ ఏర్పాటు చేసి, అదే రోజు మార్గదర్శకా లు విడుదల చేసి, అదే రోజున మిగతా 2లో..

# దేశ రాజధానిలో ఘోరం..

### బేబీ కేర్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం

### ఏడుగురు శిశువుల మృతి



దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు నవజాత శిశువులు మృతి చెందారు.. మరికొందరు కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ దుర్ఘటన తూర్పు ఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలోని పిల్లల ఆసుపత్రిలో శనివారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు శిశువులు మృతి చెందగా.. మరో ఆరుగురు మిగతా 12లో..

## తీవ్ర తుఫానుగా మారిన ‘రెమల్’..

### బంగ్లాదేశ్, బెంగాల్ తీరాన్ని తాకనున్న తుఫాన్

‘రెమాల్’ తుఫాను తీవ్ర తుఫానుగా మారింది. ఆదివారం అర్ధరాత్రి పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపం, బంగ్లాదేశ్‌లోని ఖేపుపరా మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉంది. మరోవైపు తీవ్ర తుపాను ‘రెమల్’ హెచ్చరికల మధ్య కోల్ కతాలో వర్షం ప్రారంభమైంది. ఈ మేరకు వాతావరణ శాఖ సమాచారం ఇచ్చింది. ముందస్తు రుతుపవనాల సీజన్‌లో బంగాళాఖాతంలో తుఫాను రావడం ఇదే తొలిసారి. భారత వాతావరణ శాఖ (%×వీణ%) ఆదివారం విడుదల చేసిన సమాచారం ప్రకారం.. ‘రెమల్’ ఉత్తర బంగాళాఖాతం, ఖేపుపారాకు 220 కి.మీ దక్షిణ–ఆగ్నేయంగా.. సాగర్‌కు 210 కి.మీ దక్షిణ–ఆగ్నేయంగా తీవ్ర తుఫానుగా మారింది. ఇది మరింత బలపడి ఈరోజు అర్ధరాత్రి నాటికి సాగర్ ద్వీపం, ఖేపుపరా మధ్య పశ్చిమ బెంగాల్ మరియు పక్కనే ఉన్న మిగతా 12లో..




### నాపై నిరాధార ఆరోపణలు చేస్తే

# ఊరుకోను

### రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం

### మిల్లర్లపై చర్యలు తీసుకుంటే అవినీతి ఆరోపణలు

### అవకతవకలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

### ఓర్వ లేక ఉత్తమ్‌పై ఆరోపణలు: మంత్రి దుద్దిళ్ల

‘నేను ఉత్తమ్ కుమార్ రెడ్డిని.. నాపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోను’ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, మహేశ్ కుమార్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతలపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. తాను మిల్లర్లపై చర్యలు తీసుకుంటే అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మిగతా 12లో..

# సంపాదకీయం

## తాయిలాలతో సరిపుచ్చుతున్నారు

దేశంలో రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసం అన్న అంశం ఇప్పుడు చర్చగా మారింది. పార్లమెంటు ఎన్నికల్లో ఇప్పుడు ఇవే ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న వేళ పార్టీలకు అతీతంగా అంతా వీటిపై చర్చించాలి. ఎక్కల లోపాలు జరిగాయో గుర్తించాలి. అంతే తప్ప ఎవరికి వారు తాము సచ్ఛీలురమని చెప్పుకోవడానికి లేదు. అయితే దీనికి అంతా ప్రధాని మోడీ కారణమంటూ..ఆయన వైపే వేలెత్తి చూపుతున్నారు. ఎందుకంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నేతగా ఆయన ప్రధాని హోదాలో ఉన్నారు కనుక విమర్శలు చేయడంలో తప్పులేదు. నిజానికి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేయడంలో అందరూ ఆరితేరారు. కాంగ్రెస్ ఈ విషయంలో ముందుంటుంది. వారే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడం నేర్పారు. కమ్యూనిస్టులు తమ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేశారు. ఇప్పుడు వీలుకాదు కనుక ఎదుటివారిపై ఏడుస్తున్నారు. ఇక రాజ్యాంగ వ్యవస్థలను తుంగలో తొక్కడంలో అందరూ అందరే. అందులో అందరూ ఆరితేరారు. కేంద్రంలో మోడీ ఎంతగా ముందున్నారో.. రాష్ట్రాల్లో వివిధ పార్టీల సిఎంలు కూడా అదే పనిలో ఉన్నారు. ఎవరూ ఎవరికీ తీసిపోవడం లేదు. ఈ విషయంలో నిజంగానే చర్చ జరగాలి. అధికారం అనుభవించడానికే అన్న తీరుగా పాలకులు పాలన సాగిస్తున్నారు. ఓట్లు వేయాలి కనక ప్రజలకు తాయిలాలతో సరిపుచ్చుతున్నారు. ఇప్పుడు తాజాగా మోడీపై రాజ్యాంగం రద్దు, మార్చడం వంటి విమర్శలు రావడానికి కారణం లేకపోలేదు. నిజానికి రాజ్యాంగాన్ని అవసరమైన మేరకు మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అయితే గత పదేళ్లుగా అధికారంలో ఉన్నది మోడీ కనుక ఆయన చర్యలను ఆక్షేపిస్తూ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నారు. ఎన్నికల్లో ఇదే ప్రధాన అంశంగా చేసుకుని కాంగ్రెస్ తదితర పార్టీలు ప్రచారం చేపట్టాయి. నిజానికి అధికారంలో ఉన్నవారు తము చేస్తున్న పనులను సమర్థించుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇకపోతే బిజెపిని విమర్శించే క్రమంలో ప్రతిదానికి స్వాతంత్ర్య ఉద్యమం గురించి మాట్లాడడం విపక్షాలకు అలవాటు అయ్యింది. తామంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నామని చెప్పడం కాంగ్రెస్ అలవాటు చేసుకుంది. ఇప్పటికీ ఆనాటి ఉద్యమకారులు లేరు. అయినంత మాత్రాన మిగతావారిని మీరు ఉద్యమంలో పాల్గొన్నారా అన్న హేళన చేయడం కాంగ్రెస్, కమ్యూనిస్టులకు బాగా అలవాటు అయ్యింది. కేంద్రం తీసుకుంటున్న ప్రతి చర్యను భారత స్వాతంత్ర్య పోరాట యోధులను అవమానించి నట్టేనని చేస్తున్న విమర్శలకు అర్థం లేదు. నిజానికి ఒకరంటే ఒకరికి పడదు. అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలంగా ఉండేలా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తుంటారు. ఇందుకు కాంగ్రెస్, లెఫ్ట్ పాలిత రాష్ట్రాల సిఎంలు కావచ్చు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడున్న ప్రధానులు కూడా మినహాయింపు కాదు. అనేక విషయాల్లో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. ఇప్పుడు విమర్శలు చేస్తున్న వారు తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలాగే వ్యవహరించారు. ఆనాడు వారు సచ్ఛీలురుగా ఉండివుంటే ఇలా జరిగేది కాదు. సంప్రదాయాలు కొనసాగేవి. ఇదిలావుంటే మోడీ అధికారం లోకి వచ్చిన తరవాత ఈ పదేదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రకటనలు తప్ప ప్రలకు పెద్దగా ఉపయోగ పడిందేమీ లేదు. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకుంటున్నారు. ప్రతిదీ భూతద్దంలో చూపి బ్రహ్మాండంగా చేశామని అంటున్నారు. అలా అయితే కర్నాటకలో ప్రజలు తిరస్కరించేవారుకాదు. ఎన్ని విధాలుగా చెప్పుకున్నా పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు ప్రచారం చేసుకోవడం మినహా ఇతర విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అమిత్‌షా, మోడీ ద్వయం రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి సఫలం అయ్యారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటున్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే విషయాలు ప్రధానంగా చర్చకు దారితీసాయి. పరస్పర విమర్శలు తప్ప చేసిన పనుల గురించి చెప్పుకునే ధైర్యం బిజెపి, కాంగ్రెస్ నేతలకు లేకుండా పోయింది. మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ, అమిత్ షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ఇవన్నీ కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసినవే. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగి స్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నంగా ఉండలేకపోతోంది. దీనిని రాజ్యాంగ వ్యవస్థ దుర్వినయోగం అనవచ్చు..రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం అనవచ్చు..మొత్తంగా ప్రజల సంక్షేమానికి చేస్తున్న చర్యలయితే కాదు.

## మన్మర్రి గ్రామంలో ఘనంగా మైసమ్మ తల్లి, బొడ్రాయి బోనాలు

ప్రజా జ్యోతి షాబాద్ (26.05.2024). రంగారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో ఘనంగా మైసమ్మ తల్లి, బొడ్రాయి బోనాలు ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.మన్మర్రి గ్రామంలో ఘనంగా మైసమ్మ తల్లి, బొడ్రాయి బోనాలు ప్రజా జ్యోతి షాబాద్ (26.05.2024). రంగారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో ఘనంగా మైసమ్మ తల్లి, బొడ్రాయి బోనాలు ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## మూసాపేటలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాష

కూకట్ పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోని గూడ్స్ షెడ్ రోడ్డులోని రాయల్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను భాష ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో దాదాపు 400 మందికి ఉచితంగా షుగర్, థైరాయిడ్, సాధారణ చికిత్సలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసాపేట పరిసర ప్రాంతాలలో ఆయా బస్తీలలో ప్రతివారం వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.

నాల్గవ రోజు ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ ముస్సి , డాక్టర్ రజిత, ప్రవీణ్, శ్రీకాంత్ , రాకేష్ , సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము సచిన్ కుమార్, మోహన్ రావు, ఇస్మాయిల్, జోసఫ్, జాన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలోని పలు జిల్లాల్లో

# వర్ష బీభత్సం

మొదటిపేజీ తరువాయి..

ప్రాణాలు కోల్పోయారు. పిడుగుపాట్లకు కూడా ప్రాణనష్టం సంభవించింది. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని మునిరంగస్వామి ఆలయ ఆవరణలో ధ్వజస్తంభం నేలకొరిగింది. కోస్గిలోని రామాలయం చౌరస్తా వద్ద ఉన్న హైమాస్ట్ లైట్ స్తంభం విరిగి కరెంట్ తీగలపై హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్, వనస్థలిపురం, ఉప్పల్, నాగోల్, సరూర్‌నగర్‌లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. నాగారం, కీసర, %జుజxూ%, మౌలా అలీ మరియు దమ్మాయిగూడలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అలాగే పలుచోట్ల పిడుగులు పడ్డాయి. హైదరాబాద్‌లో పలుచోట్ల ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. మేడ్చల్ నాగోల్, మన్సూరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఎల్‌బీనగర్, వనస్థలీపురంలో గాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. శామీర్ పేటలో భారీగా ఈదురు గాలులు వీస్తున్నాయి. గాలి తాకిడికి రోడ్డుపై వెళ్తున్న బైకర్ పై ఓ చెట్టు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. నల్లగొండలోని పానగల్ ట్కప్లైఓవర్ సమీపంలో ఓ లాడ్జి ఎలివేషన్ విరిగి పడటంతో విద్యుత్తు వైర్లు తెగిపడ్డాయి. దాంతో సాయంత్రం నుంచి రాత్రి వరకు చాలాచోట్ల విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. అక్కడక్కడ పిడుగులు పడ్డాయి. హాలియాలో పిడుగుపాటుకు గంగిరెద్దు, పెద్దవూర మండలం పులిచర్లలో రెండు గొర్రెలు మృత్యువాతపడ్డాయి. గుడిపల్లి మండలం నడిమిబావిగూడెంలో ఓ ఇంట్లోని కొబ్బరి చెట్టుపై పిడుగుపడగా మంట లు చెలరేగాయి. కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లిలో పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధమైంది. ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయి. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్‌తోపాటు పలుచోట్ల ధాన్యం తడిసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బాన్సువాడ, కోటగిరి, రుద్రూర్, చందూర్, మోస్రా మండలాల్లో గాలిదుమారం తీవ్రనష్టం వాటిల్లింది. బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో 15 గృహ, 10 వ్యవసాయ విద్యుత్తు స్తంభాలు విరిగిపడ్డాయి. సుమారు 20 ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. బాన్సువాడ-కామారెడ్డి ప్రధాన రహదారిపై కొయ్యగుట్ట వద్ద భారీ వృక్షం రోడ్డుపై పడింది. బాన్సువాడ మినీ ట్యాంక్‌బండ్ వద్ద సోలార్ హైమాస్ట్ లైట్ స్తంభాలు పడిపోయాయి. రుద్రూర్ మండలం అంబంలో చెట్టు విరిగి ఇంటి మీద పడింది. అంబం శివారులో భారీ వృక్షం కూలి ఒక ఆటో, రెండు బైక్‌లు ధ్వంసమయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం హస్నాపూర్, జామిడి, వడ్డాడి గ్రామాల్లో ఆదివారం ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. హస్నాపూర్, ఉండం, సుంకిడి మీదుగా మహారాష్ట్రకు వెళ్లే ప్రధాన రోడ్డుపై భారీ వృక్షం నేలకొరగడంతో గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం కొండపల్లిలో ఎడ్లబండిపై పిడుగు పడటంతో రెండు ఎడ్లు మృత్యువాతపడ్డాయి. రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. కొత్తచెడువాయిలో పిడుగుపాటుకు గడ్డివాము దగ్ధమైంది. దహెగాం మండలం లగ్గాం గ్రామం లో విద్యుత్తు షాక్‌తో ఎద్దు మృత్యువాతపడింది.



పడింది. నవాబ్‌పేట మండలం ఇప్పటూర్‌లో ఓ హోటల్ పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. ఒక్కసారిగా వీచిన గాలిదుమారంతోపాటు కురిసిన వర్షానికి నల్లగొండ జిల్లాలోని పలుచోట్ల తీవ్ర నష్టం జరిగింది. నల్లగొండ జిల్లా కేంద్రంతోపాటు కనగల్, కట్టంగూర్, పెద్దవూర, అనుముల మండలాల్లో చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్తు స్తంభాలు నేలకూలాయి. ఇండ్ల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. నల్లగొండ-కట్టంగూర్ రోడ్డులో పెద్ద సంఖ్యలో చెట్లు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తీవ్రమైన పోడి, వేడి వాతావరణం నుండి తాత్కాలిక ఉపశమనాన్ని తెచ్చి, ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. తూర్పు జిల్లాలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తున్నది. కీసర, ఘట్‌కేసర్ ప్రాంతాల పరిధిలో ఈదురుగాలులు వీస్తూ ఉరుములతో కూడిన వర్షం కురిసింది. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అబ్దుల్లాపూర్‌మెట్‌లోనూ ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట ప్రాంతాల్లో ఉధృతంగా ఈదురుగాలులు వీశాయి. ఉప్పల్, హయత్‌నగర్ ప్రాంతంలో గాలికి రేకులు, గుడిసెల పైకప్పులు కొట్టుకుపోయాయి. మల్కాజ్‌గిరి, తుర్కయాంజ్‌లో ఈదురుగాలులు వీయగా.. వర్షం కురిసింది. పలుచోట్ల పిడుగులుపడ్డాయి. అలాగే, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట పరిధిలోనూ ఈదురుగాలులతో వర్షం వాన కురిసింది.

# 1100 కోట్ల కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభు త్వం టెండర్లను పిలిచిందని కేటీఆర్ తెలిపా రు. ఇచ్చిన హామీల అమలులోలేని ఈ జెట్‌స్పీడ్..అవినీతి సొమ్ము పొందేందుకు కాంగ్రెస్ పెద్దలు చూపించారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో సేకరించిన రూ.7 వేల కోట్ల విలువ చేసే ధాన్యం నిల్వలపై కాంగ్రెస్ ప్రభు త్వం ఇవ్వకుండా నిబంధనలో మార్పులుచేసి గ్లోబల్ టెండర్ల పేరుతో కుట్రకు తెరలేపారని వెల్లడించారు. ఈ టెండర్లను కేంద్రియ భండార్, ఎల్జీ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ కంపెనీ, నాకాఫ్ సంస్థలు దకించుకున్నాయని తెలిపారు. ఈ సంస్థల్లో కేంద్రియ భండార్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం బ్లాక్‌లిస్టులో పెడితే ఆ సంస్థకు నిబంధనల్లో మినహాయింపు ఇచ్చి టెండర్



కన్నేసిందని, 35 లక్షల టన్నుల ధాన్యం అమ్మకం కోసం గ్లోబల్ టెండర్ల పేరుతో రూ.700 కోట్ల నుంచి రూ.800 కోట్ల వరకు స్కాం జరిగిందని, మధ్యాహ్న భోజన పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్నబియ్యం కొనుగోలు కోసం రూ.300 కోట్లకు రెండో కుంభకోణం జరిగిందని వివరించారు. ధాన్యానికి క్వింటాలకు రూ.2,100 చొప్పున స్థానిక మిల్లర్లు కొంటామని చెప్పినా.. వారికి దక్కించుకునేలా కాంగ్రెస్ పెద్దలు చేశారని పేర్కొన్నారు. గ్లోబల్ టెండర్లలో భాగంగా క్వింటాలుకు రూ.1,885 నుంచి రూ.2,007కు కోట్‌చేసి కేంద్రియ భండార్, ఎల్జీ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ కంపెనీ, నాకాఫ్ సంస్థలు టెండర్లు దక్కించుకున్నాయని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వ పెద్దలే కావాలని తకువగా గ్లోబల్ టెండర్లు పిలిచి కట్టబెట్టారని వెల్లడించారు. అయితే నాలుగు సంస్థలు గోదాముల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని తీసుకెళ్లకుండా, మిల్లర్లను బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ఆరోపించారు. క్వింటాలుకు రూ.2,230 తమకు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4 వేల రైస్‌మిల్లర్లను ఈ కాంట్రాక్ట్ సంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని తెలిపారు. బలవంతంగా వసూళ్లకు పాల్పడుతూ మనీలాండరింగ్ చేస్తున్నాయని అన్నారు.ఇందుకు సదరు కాంట్రాక్ట్ సంస్థలు.. 'సీఎం పేషీకి ఖర్చయిందట.. ఢిల్లీ ఏఐసీసీ పెద్దలకు వాటాలు పంపించారట.. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖజానా నింపారట.. అందుకే క్వింటాలుకు కనీసం రూ.150 వరకు అదనంగా కలిపి చెల్లించాలి' అని రైస్‌మిల్లర్లపై ఒత్తిడి తెస్తున్నాయని చెప్పారు. ఈ మేరకు అదనపుగా డబ్బులు ఇవ్వకపోతే సివిల్ సైప్లై శాఖ, విజిలెన్స్ శాఖలతో కేసులు పెట్టిస్తామని భయపెడుతున్నాయని వివరించారు. ధాన్యం సేకరించాల్సిన సంస్థలతో ప్రభుత్వ పెద్దలు నగదు వసూలు చేయించటం విడ్డూరంగా ఉ ందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు కనీసం రూ.200 చొప్పున అదనంగా వసులుచేసినా అది రూ.700 కోట్ల నుంచి రూ.800 కోట్ల చేరుకున్నదని వివరించారు. ధాన్యం కొనుగోలుకు టెండర్లు వేసిన ఈ సంస్థలు మిల్లర్ల నుంచి డబ్బులు ఎట్లా వసూలు చేస్తున్నాయని ప్రశ్నించారు. మిల్లర్ల నుంచి డబ్బులు వసూలు చేసే అధికారం ప్రైవేటు సంస్థలకు ఎవరిచ్చారని నిలదీశారు. గడువు ముగిసినా, వాటిని బ్లాక్ లిస్టులో పెట్టకుండా తమ డబ్బుల కోసం వారికి మరింత గడువు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేస్తున్నదని ప్రశ్నించారు. ఆ సంస్థలకు మరింత గడువు ఇస్తే రూ.150 కోట్ల వడ్డీని నష్టం కింద సివిల్ సైప్లై కార్పొరేషన్ అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందని వెల్లడించారు.

## ఇజ్రాయిల్‌పై హమాస్

# భారీ క్షిపణి దాడి

మొదటిపేజీ తరువాయి..

వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆదివారం తన టెలిగ్రామ్ ఛానెల్‌లో అల్ ఖస్సామ్ బ్రిగేడ్స్ ఒక ప్రకటనలో.. ''పౌరులపై జియోనిస్ట్(ఇజ్రాయిల్) చేస్తున్న మారణకాండకు ప్రతిస్పందగా రాకెట్‌లను ప్రయోగించాము'' అని చెప్పారు.గాజా స్ట్రిప్ నుంచి రాకెట్లు ప్రయోగించినట్లు హమాస్ అల్ అక్సా టీవీ తెలిపింది. గత నాలుగు నెలలుగా టెల్ అవీవ్‌లో రాకెట్ సైరన్లు వినిపించలేదు, అయితే సైరన్‌లకు గల కారణాన్ని ఇజ్రాయిల్ సైన్యం వెంటనే వెల్లడించలేదు. ఇజ్రాయెల్ అత్యవసర వైద్య సేవలు, తమకు



ఎలాంటి ప్రాణనష్టం గురించి నివేదికలు అందలేదని చెప్పింది. దక్షిణ గాజాలోని రఫా ప్రాంతం నుంచి హమాస్ కనీసం ఎనిమిది రాకెట్లను ప్రయోగించగా, అనేక రాకెట్లను ఇజ్రాయిల్ సైన్యం అడ్డగించిందని బీబీసీ తెలిపింది. హెర్జియా, పెటా టిక్వాతో సహా వివిధ నగరాల్లో, పట్టణాల్లో సైరన్లు మోగినట్లు నివేదికలు వెల్లడించాయి. గతేడాది అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయిల్‌పై దాడి చేసి 1200 మందిని హతమార్చడమే కాకుండా 240 మంది బందీలుగా గాజాలోకి తీసుకెళ్లి యుద్ధానికి ఆజ్యం పోశారు. అప్పటి నుంచి ఇజ్రాయిల్ హమాస్ మిలిటెంట్లు, వారి స్థావరాలే లక్ష్యంగా భీకరదాడులు చేస్తోంది. ఇప్పటికే గాజా నగరం సర్వనాశనం అయింది. మరోవైపు ఈజిప్ట-గాజా సరిహద్దుల్లోని రఫాను స్వాధీనం చేసుకునే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు చేస్తోంది. ఈ ప్రాంతంలోని హమాస్ మిలిటెంట్లను నిర్మూలించడమే లక్ష్యంగా పేర్కొంది. ఈ యుద్ధం వల్ల అమాయకమైన పాలస్తీనా పౌరులు 36,000 మంది మరణించారు.

## గుట్కా తయారీ, అమ్మకానికి నిషేదం

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంది. ఆ ఉత్తర్వుల్లో ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006లోని సెక్షన్ 30లోని సబ్ సెక్షన్ 2లో క్లాజ్ ఏ కింద అనుసరించిన అధికారాలను అమలు చేయడంలో 2,3,4 ఆహార భద్రత, ప్రమాణాలు, రెగ్యులేషన్ ప్రజారోగ్య దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్, పొగాకు, నికోటిన్, పౌచ్ లు, ప్యాకేజీ, కంటెయనర్లు మొదలైన వాటిలో ఫ్యాక్ చేసిన



గుట్కా, పాన్ మస్లాలా తయారి, నిలువ, పంపిణీ, రవాణా, విక్రయాలను నిషేదించబడింది.నిర్ణయాలు తీసుకుంటుంది. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంది.

## నేడే ఎమ్మెల్సీ

# ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 34 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. పోలింగ్ డే రోజు ఈ మూడు జిల్లాల్లో ప్రత్యేక సెలవు ప్రకటించారు. అధికారులు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రేపు జరిగే పోలింగ్ కు అధికార యంత్రాంగం చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రచారం ముగించిన అభ్యర్థులు ఇక



పట్టభద్రుల ఆశీస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. విద్యావంతుల ఓటు ప్రాధాన్యత తెలుపడం ఎలాగో తెలుసా..? అయితే సాధారణ ఎన్నికలతో పోల్చితే పట్టభద్రుల పోలింగ్ కాస్త భిన్నంగా ఉంటుంది.. 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన నేపథ్యంలో జంబో బ్యాలెట్ ద్వారా పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఓటర్లు అభ్యర్థులకు అంకె ద్వారా వారి ప్రాధాన్యత తెలపాల్సి ఉంటుంది. ఒకటోవ ప్రాధాన్యత, రెండోవ ప్రాధాన్యత ఇలా వారికి నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాల్సి ఉంటుంది. ఓటు వేసే క్రమంలో ఇంటూ గుర్తు, ఇతర సింబల్స్ రాయకూడదు. మొదటి ప్రాధాన్యత అయితే అక్కడ ఒక నిలువు గీత మాత్రమే పెట్టి వారి ప్రాధాన్యత తెలపాలి. పోలింగ్ బూత్‌లో ఇచ్చిన పెన్ను మాత్రమే వాడాలి. కాదని ఎలాంటి ప్రయోగాలు చేసిన మీ ఓటు బురదలో వేసినట్లే అవుతుందంటున్నారు ఎన్నికల సంఘం అధికారులు. సోమవారం 27వ తేదీ ఉదయం 8గంటల నుండి సా.4 వరకు పోలింగ్ జరుగుతుంది.. 48 గంటల పాటు మూడు జిల్లాల పరిధిలో మద్యం దుకాణాలు మూసి వేశారు. పోలింగ్ రోజు ఉ.6 నుండి సా.8 వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ పొదుపును అలవరుచుకోవాలి.

షాబాద్,ప్రజా జ్యోతి (26.05.2024): ప్రతిఒక్కరూ పొదుపును అలవరుచుకోవాలని శ్రీ వివేకానంద పరస్పర సహకార పొదుపు సంఘం అధ్యక్షుడు నర్సింలు అన్నారు. ఆదివారం షాబాద్ ఎంఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆయన అధ్యక్షతన 19వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సంఘం గడిచిన 19 సంవత్సరాల్లో దిన దినాభివృద్ధి చెందుతూ, 802 మంది సభ్యులతో రెండున్నర కోట్ల టర్నోవర్ సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ మండల సమాఖ్య ముఖ్య సలహాదారు బాల్ రాజ్, పాలక మండలి సభ్యులు మల్లికార్జున్, ప్రదీప్, రజినీకాంత్, హరీష్,చంద్రయ్య, సత్యం,గౌరీశ్వర్,భాగ్యవతి,మల్లేష్,రవీందర్ గౌడ్ పాల్గొన్నారు...



# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వ పెద్దపీట

- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- గున్గల్‌లో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం
- ఎమ్మెల్యేను సన్మానించిన ఆలయ కమిటీ నిర్వాహకులు



**యాచారం, మే 26 (ప్రజాజ్యోతి):** ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గునుగల్ లో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు గత మూడు రోజులుగా ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కనుల పండువగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు దోహదపడేవి ఆలయాలని గ్రామస్తులందరి సహకారంతో ఇష్ట దైవమైన ఇలవేల్పుల ఆలయాలు నిర్మించుకోవడం సంతోషమన్నారు. ప్రజల్లో భక్తుల్లో భక్తి భావం సంతరించుకునేలా వార్షికోత్సవాలు నిర్వహించడం ఆధ్యాత్మిక భక్తి భావం పెంపొందించడమే అన్నారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో నెలకొన్న దేవాలయాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గిరమోని బిక్షపతి, ఉపాధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, గిరమోని అశోక్, ప్రధాన కార్యదర్శి గొట్టం కృష్ణ, కోశాధికారి గిరమోని దుర్గయ్య, కార్యదర్శి రాజేష్, ప్రధాన కార్యదర్శి గిరమోని ఈశ్వర్ ఇతర కమిటీ సభ్యులతోపాటు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కే శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్, నాయకులు వరికుప్పల సుధాకర్, మచ్చ లక్ష్మణ్, అమృత సాగర్, ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వందకి పైగా నగరాల్లో యుపీఎస్‌సీ అభ్యాస్ ప్రిలిమ్స్‌ను నిర్వహిస్తున్న విజన్ ఐఏఎస్






**శేరిలింగంపల్లి,మే26(ప్రజాజ్యోతి):** ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ టీచింగ్‌లో అగ్రగామి సంస్థ అయిన విజన్ ఐఏఎస్,భారతదేశంలోని 100కి పైగా నగరాల్లో యుపిఎస్‌సి అభ్యాస్ ప్రిలిమ్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. యూపీఎస్ సి అభ్యాస్ ప్రిలిమ్స్ ఏ వి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, సైన్స్ %ఙ% కామర్స్ (హైదరాబాద్‌లోని ఆఫ్‌లైన్ సెంటర్) లో జరిగింది. హైదరాబాద్‌లో 1,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 28,000 మందికి పైగా దీనిలో పాల్గొననున్నారు. మే 26, 2024న దీనిని నిర్వహించటానికి షెడ్యూల్ చేయబడింది. హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్, భోపాల్, చండీగఢ్, ఢిల్లీ,గౌహతి,జైపూర్, జోధ్‌పూర్, లక్నో, ప్రయాగ్‌రాజ్, పూణే,రాంచీ సహా పలు నగరాల్లోని వివిధ కేంద్రాలలో పరీక్ష జరుగుతుంది. యుపిఎస్‌సి ప్రిలిమ్స్ పరీక్ష యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్ష ప్రయాణానికి నాంది పలికుతుంది. దీని ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఆబ్జెక్టివ్ థింకింగ్ మరియు రీజనింగ్ స్కిల్స్‌ను విశ్లేషించడంలో, పెంపొందించడంలో ఔత్సాహికులకు సహాయపడేందుకు విజన్ ఐఏఎస్ అభ్యాస్ ప్రిలిమ్స్‌ను నిర్వహిస్తోంది. విజన్ఐఏఎస్, హైదరాబాద్, బ్రాంచ్ హెడ్,హారేకృష్ణ సింగ్ మాట్లాడుతూ..యుపిఎస్‌సి అభ్యర్థులకు ఇది సంతోషకరమైన రోజు! దేశవ్యాప్తంగా 100కి పైగా పరీక్షా కేంద్రాలలో అభ్యాస్ ప్రిలిమ్స్ మాక్ టెస్ట్ 3లో హాజరయ్యే అభ్యర్థులకు విజన్ఐఏఎస్ తన తలుపులు తెరుస్తోంది. వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు నిజమైన యుపిఎస్‌సి ప్రిలిమ్స్ అనుభవాన్ని పొందేలా రూపొందించబడిన వాతావరణంలో తమకు కేటాయించిన కేంద్రాలలో పరీక్ష రాస్తున్నారు. ఇది వారి పరీక్ష సంసిద్ధత ను పరీక్షించటం తో పాటుగా జాతీయ స్థాయిలో తులనాత్మక విశ్లేషణను అందిస్తుంది.

# రైతులు విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- రైతులు నాణ్యమైన విత్తనాలు కొని అధిక దిగుబడి పొందాలి
- పీఏసీఎస్ డైరెక్టర్ పడాల రాములు



**చేవెళ్ల మే 26(ప్రజా జ్యోతి):** వాన కాలం పంటల సాగుకు విత్తనాలు కొనుగోలు చేసే రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిఏసిఎస్ డైరెక్టర్ పడాల రాములు రైతులకు సూచించారు. ఆదివారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... వ్యవసాయ శాఖ అనుమతులు లేకుండా గుర్తు తెలియని వారు విక్రయించే విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయొద్దు అన్నారు. లూజుగా విడిగా అమ్ముతున్న విత్తనాలు ఎట్టి పరిస్థితిలో కొనుగోలు చేయొదన్నారు. వ్యవసాయ శాఖ నుంచి అనుమతులు ఉన్న దుకాణాల్లో మాత్రమే కోనాలన్నారు. రైతులు కొన్న విత్తనాలకు సంబంధించిన రసీద్ ను దుకాణం నుంచి తప్పనిసరిగా తీసుకొవాలన్నారు. పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లు విత్తనాల ప్యాకెట్ రైతు దగ్గరని భద్రపరుచుకోవాలి అన్నారు. ప్రభుత్వ అనుమతి లేని వివిధ రకాల పేర్లతో రైతులను మభ్య పెట్టేందుకు అమ్మే విత్తన దారుల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లో తక్కువ ధరకు ఇస్తామన్న నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చే నకిలీ విత్తనాలు అమ్మినచో వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. సాగుకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు.

# క్రీడలతోనే మంచి సంబంధాలు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- బూర్గులలో విజయవంతంగా బీపీఎల్ 7 క్రికెట్ టోర్నమెంట్




**షాద్ నగర్, మే 26(ప్రజాజ్యోతి):** క్రీడలతో వ్యక్తుల మధ్య గ్రామాల మధ్య ప్రాంతాల మధ్య మంచి సంబంధాలు ఏర్పడతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో నిర్వహించిన బీపీఎల్ 7 క్రికెట్ టోర్నీలో భాగంగా కీర్తిశేషులు చిన్న చిన్నోళ్ల జంగమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీలో గత 25 రోజుల నుండి దాదాపు 54 నాలుగు టీములు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్ సందర్భంగా మొదటి బహుమతిగా బూర్గుల సీనియర్ టీం మనీ ప్రైస్ 80,000 రెండో బహుమతి 40,000 వేల రూపాయలు తిరుమలగిరి జట్లు కైవసం చేసుకున్నాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, ఫరూక్నగర్ మండల జడ్పీటిసి వెంకటరామిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ అరుణ శివకుమార్, ఎక్స్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్ , లింగారెడ్డి గూడా అశోక్, ఆగిరి శేఖర్, దేవగిరి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పూరి సురేష్ శెట్టికి గౌరవ డాక్టరేట్ ప్రధానం



**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే26(ప్రజా జ్యోతి):** వనపర్తికి చెందిన వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టికి ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు. తమిళనాడులోని హొసూర్ లో విజయన్ అకాడమీ ఫౌండర్ ఏఐసిఏ అడ్వైజరీ బోర్డు మెంబర్ మాస్టర్ బాబు విజయాన్, ఇండియా, ఆఫ్రికా ట్రేడ్ కౌన్సిల్ కమిషనర్ డాక్టర్.పి రాధాకృష్ణన్, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, డాక్టర్ ఎస్. రవి చంద్రన్ చేతుల మీదుగా అరుదైన""గౌరవ డాక్టరేట్ పట్టా ప్రధానం"చేశారు. ఈ సందర్భంగా పూరి సురేష్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో తాను చేసిన చేసిన సేవలను గుర్తించి ఇంతటి అరుదైన గౌరవం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి



**నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 26:** వరంగల్ - ఖమ్మం - నల్గొండ - గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రులందరూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. నిరుద్యోగులకు రాబోయే కాలంలో అత్యధిక ఉద్యోగ నోటిఫికేషన్లు రాబోతున్నాయని, అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ప్రమోషన్లు, బదిలీలు, స్పౌజ బదిలీలు, 317 జీవో, కానిస్టేబుల్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ సంబంధించిన సమస్యలన్నీ కూడా సాధ్యమైనంత త్వరలో పరిష్కారం అవుతాయని తెలిపారు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్టభద్రులందరూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.

# భారీ వర్షానికి రేకుల షెడ్డు కూలి ముగ్గురు మృతి

- తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలో ఘటన









**నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి )మే 26 :**లిభారీ వర్షానికి రేకుల షెడ్డు కూలి ముగ్గురు మృతి చెందిన ఘటన నాగర్ కర్నూలు జిల్లాలోని తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామ శివారు అయ్యప్ప టెంపుల్ సమీపంలో సంఘటన చోటుచేసుకుంది. మృతి చెందిన వారికి నాగర్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలింపు.. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో జిల్లాలో శాఖలో పనిచేసిన ఉన్నతాధికారులు వర్షాకాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు

# సూర్య చిన్న పిల్లల హాస్పిటల్ ప్రారంభోత్సవం

- ఆసుపత్రిని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**నందిగామ, మే 26(ప్రజాజ్యోతి):** చౌదరి గూడ మండలం లాల్ పహాడ్ లో డాక్టర్ ఎగ్బాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య చిన్న పిల్లల హాస్పిటల్ ను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఆయనతో పాటు బిజెపి సీనియర్ నాయకులు పసుల నర్సింహా యాదవ్, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, గడ్డమీది రాజు, నరేందర్ రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. పేదలకు నాణ్యమైన ధరలకే వైద్య సేవను అందించాలని కోరారు.నరేందర్ రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. పేదలకు నాణ్యమైన ధరలకే వైద్య సేవను అందించాలని కోరారు.



# నాగర్ కర్నూల్ కేంద్రంలో వాన బీభత్సం

- అరగంట పాటు కొనసాగిన భారీ వర్షం
- రైతుల్లో ఆనందోత్సవం - దుక్కికి అణువుగా మారిన భూములు



**నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 26:** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని కొల్లాపూర్, నాగర్ కర్నూల్ కేంద్రంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నాగర్ కర్నూల్ పట్టణంలో అరగంట పాటు సుడి గాలివానతో బీభత్సం సృష్టించింది. భారీ వర్షానికి దుక్కులు దునడానికి అనువైన వర్షం కురిసిందని దీంతో రైతుల మొహంలో ఆనందం విరిసింది. నాగర్ కర్నూల్ మండలంలోని పలు పల్లెల్లో భారీ బీభత్సమైన వానతో చెట్లు నేలకొరిగాయి. కొన్ని గ్రామాల్లో ఎలక్ట్రిక్ సిటీకి తీవ్ర అంతరాయం ఏర్పడింది. సకాలంలో వర్షాలు కురుస్తుండడంతో ఈసారి సాగు చేయడానికి అణువుగా వర్షం కొరియడం ద్వారా రైతులు దుక్కులు దున్నడానికి రైతులు సిద్ధమవుతున్నారు.

**- పిడుగుపాటుకు బాలుడు మృతి**

- నాగర్ కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి మండలం హాలో ఉరుములు మెరుపులు తో కూడిన భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో ఓ బాలుడు చెట్టు కింద నిలబడి ఉండగా ఆ ప్రాంతంలో పిడుగుపాటుకు బాలుడు లక్ష్మణ్ (13 అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి తండ్రి కొడుకులు గ్రామ సమీపంలోని పొలంలోకి మేకలను మేపడానికి వెళ్లగా సాయంత్రం కురిసిన భారీ వర్షం తో పిడుగుపాటుకు గురై అక్కడక్కడ మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# దినకర్‌నగర్‌లో "ఏ వన్ కేర్ హాస్పిటల్ " ప్రారంభం

- ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**మౌలాలి, మే 26, (ప్రజాజ్యోతి):** ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయ కుండా, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని మల్కాజిగి రి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు అన్నా రు. ఆదివారం ఆయన వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దినకర్ నగర్ లోని రెడ్డి కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసి న 'ఏ వన్ కేర్ హాస్పిటల్' ను ముఖ్య అతిథిగా హాజ రై ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడు తూ..ప్రజల ఆరోగ్య పరి రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు అత్యధికంగా ఉండే వినా యక్ నగర్ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏ వన్ కేర్ హాస్పిటల్ " ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని 'మైనంపల్లి' ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ వన్ కేర్ ఆసుపత్రి నిర్వాహకు లు డాక్టర్ అశోక్, డాక్టర్ అఖిల, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరే టర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు టి. వెంక టేష్ యాదవ్, సీనియర్ నేతలు జీఎన్ వీ సతీష్ కుమార్,బి కే శ్రీనివాస్, పిట్టల నాగరాజు, ఎస్ఆర్ ప్రసాద్, వినోద్ యాదవ్, సంజయ్, చంద్రశేఖర్, సంతోష్ రాందాస్, సత్య నారాయణ, నవీన్ గౌడ్, రఘుయాదవ్, ధరణి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలం కబ్జా

**కీసర. మే.26(ప్రజా జ్యోతి)** కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో గోధుమకుంట గ్రామంలోని టీ పీ ఎస్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వెంచర్లో ఫేస్ 3 లో గల ప్లాట్ నంబర్ 57,58, 533.2 గజాల స్థలాన్ని చాలా రోజుల నుండి భూ యజమానులు ఎవరు రావడం లేదని గమనించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సత్తు మహేష్ , పాషాభాయి , వీరభద్రరావు, వీరు అంతా కలిసి ఒక పథకం ప్రకారం ప్లాట్ యజమానికి తెలియకుండా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అంకం వీరభద్రరావు పేరు మీద దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్లాట్ యజమాని పిర్యాదుతో 05/2024 %ఖ/ం 420,427,447,468,471 ఖూజ. %సెక్షన్ కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు పథకంలో భాగమైన సత్తు మహేష్, పాషాబాయి, వీరభద్ర రావ్ ప్రధాన సూత్రదారులలో సత్తు మహేష్ ను అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండుకు తరలించారు. పాషాబాయి పరారిలో ఉండగా , వీరబద్ర రావు ను గతంలో అరెస్టు చేసి జుడిషియల్ రిమాండుకు తరలించారు.



# నూతన పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, మే 26 (ప్రజాజ్యోతి):** మంచాల మండల పరిధిలోని ఆగపల్లి వద్ద ఆదివారం నాడు సాయి బజరంగ్ దళ్ నూతన పెట్రోల్ పంపును ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో పంపు నిర్వాహకులు కే. కపిల్, చంద్రశేఖర్ తోపాటు మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, మంకాల దాసు, కొత్త కురుమ సత్తయ్య, అమృత సాగర్, గుణమోని జయమ్మ, ఎర్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి రూ.2,21,000 లక్షల విరాళం..!



**నందిగామ, మే 26(ప్రజాజ్యోతి):** కొత్తూర్ మున్సిపల్ లోని గ్రామ దేవతల నూతన ఆలయ నిర్మాణానికి ఎంపీటీసీ సత్యమ్మ కుమారుడు శ్రీనివాస్ తన వంతు సహాయంగా రూ. 2,21,000 లక్షల రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, సదానందం గౌడ్, మాదరం నరసింహ, యాదయ్య, రమేష్, లక్ష్మయ్య, వీరమోని శ్రీనివాస్, కృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మండలం మే 26 (ప్రజా జ్యోతి):** రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కునుషోతు మూన్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి ఇంటి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు గట్టు నర్సింహా చార్యులు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపల్లి సుధాకర్ రెడ్డి, కునుషోతు సజ్జన్, సంకినేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆదర్శప్రాయులు



**కొత్తగూడ 26 మే(ప్రజాజ్యోతి)** కొత్తగూడ మండలం లోని జడ్.పి.హెచ్.ఎస్ పోగులపల్లి పాఠశాల ఆవరణలో 2022- 23 బ్యాచ్ విద్యార్థులు పాఠశాల అవసరం కొరకు త్రాగునీటి నీ శుద్ధిపరచడం కొరకు వాటర్ ప్యూరిఫైయర్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ వజ్జా నాగలక్ష్మి గారి చేతుల మీదుగా గౌరవ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు గారికి విద్యార్థులు అందజేసినారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గారు వజ్జ. నాగలక్ష్మి గారు మాట్లాడుతూ చిన్న వయసులోనే గొప్ప మనసుతో తను చదువుకున్న పాఠశాలకు ఇలాంటి పరికరాలను అందించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారని వారిని అభినందించారు. అదే సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు గారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకొని మంచి విద్య విద్యాబుద్ధులను నేర్చుకొని తమ వంతుగా పాఠశాలకు ఏమైనా అందించాలని మంచి మనసు కలిగి ఉండడం చాలా గొప్ప అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పరీక్షల కార్యదర్శి నెల్లుట్ల .భాస్కర్ విద్యార్థులు ఈ ప్రేమ్ కుమార్ పరకాల మణికంఠ ,మధుకర్, దూశాంత్ ,నితిన్ ,పవన్ ,నందిని ఉషశ్రీ మరియు శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జల ప్రేమిందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి


* మహబూబాబాద్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఇందు భారతి



**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 26 (ప్రజా జ్యోతి ):** మహబూబాద్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధి ఇం దూ భారతి మాట్లాడుతూ బీజేపీలో 40 సంవత్సరాలు క్రమశిక్షణతో పార్టీ కోసం పనిచేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రియమందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె అన్నారు అధికార పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అనేక పార్టీ కండువాలు మార్చి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజలని మోసం చేస్తూ గ్రాడ్ వెడ్స్ ను మోసం చేస్తున్న అతనికి ఎట్టి పరిస్థితిలో ఓటు వేయద్దు అని అన్నారు టిఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో లేదు గల్లీల లేదు అలాంటి పార్టీకి గ్రాడ్ వెడ్స్ ఓటు వేస్తే అది మురిగిన ఓటుతో సమానం అని ఆమె అన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం గుజ్జల ప్రేమిందర్ రెడ్డి ని గెలిపించుకుంటే వారు కేంద్రానికి ఇక్కడ స్థానికంగా సమస్యల పరిష్కారానికి వారధిగా పని చేస్తారని ఆమె చెప్పారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆలుబాక పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన పోలీసులు

**వెంకటాపురం మే 26 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం ఏటూర్ నాగారం ఏఎస్పీ మహేష్ బి.గీతే ఐపీఎస్ సూచన మేరకు వెంకటాపురం సిఐ బండారి.కుమార్,ఆలుబాక బేస్ క్యాంప్ ఎస్సై కే.తిరుపతిరావు ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న ఎన్నికల సందర్భంగా ఆలుబాక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఖమ్మం-వరంగల్- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా మావోయిస్టు కదలికలపై అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించటానికి కృషి చేయాలని పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది.అదేవిధంగా ఎన్నికల దృష్ట్యా బాంబ్ స్క్వాడ్,డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలింగ్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా పల్లెపాలన..!?

* పల్లెలకు రాని ప్రత్యేకాధికారులు
* స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ప్రజల అవస్థలు..
* గ్రామ సభలను నిర్వహించని వైనం
* కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ
* నిధుల లేమీ.. పాలకుల పదవీకాలం ముగియటం..

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం..వెరసి పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారింది. పారిశుద్ధ్య నిర్వహణ లేక గ్రామాలు అపరిశుభ్రంగా మారాయి. చెత్త సేకరణ చేయని కారణంగా పలు గ్రామాల్లో గుట్టలుగా చెత్త పేరుకుపోవడంతో.. వీధులు దుర్గంగభరితంగా తయారవుతున్నాయి. పల్లెలు అధ్వానంగా మారడంతో పాటు..పాలన గాడి తప్పిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొగుళ్ళపల్లి మండలంలోని పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలనపై కథనం**



**మొగుళ్లపల్లి ఏప్రిల్ 26ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగియడం, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యం కావడంతో పల్లెలు అభివృద్ధిలో వెనుకబాటుకు గురికావొద్దనే ఉద్దేశ్యంతో ప్రత్యేకాధికారుల పాలనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని 25 గ్రామపంచాయతీలకు గాను మండల స్థాయి (గెజిటెడ్) అధికారులను 11 మందిని స్పెషల్ ఆఫీసర్లుగా నియమించింది. వీరు ఆయా పంచాయతీల కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం గ్రామాలను సందర్శించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇంతవరకు బాగానే ఉన్న పల్లెలకు నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించటం కారణంగా వారు పంచాయతీల్లో కానరాని పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సరిగా చేపట్టకపోవడంతో పారిశుధ్యం పడకేసిందని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 46 ప్రకారం ప్రతి 2 నెలలకోసారి పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలను నిర్వహించి వాటిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ..గ్రామంలో చేపట్టాల్సిన పనులపై చర్చిస్తుంటారు. కానీ ప్రస్తుతం సాగుతున్న ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామసభలు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల వాదన మాత్రం మరోలా ఉంది. ప్రభుత్వం నుంచి విడుదలయ్యే ఎస్ ఎఫ్ సీ నిధులు రాకపోవడం, పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్ము అంతంతమాత్రంగానే ఉండడంతో తాగునీరు, పారిశుద్ధ్య లాంటి కార్యక్రమాలకు తాము సొంతంగా ఖర్చు చేసినట్లు వారు పేర్కొంటున్నారు. కేవలం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల 4 నెలలకోసారి జనాభా దామాషా ప్రకారం విడుదలవుతున్నాయని, కానీ అవి ట్రాక్టర్ కిస్తీలు, డిజిల్, కార్మికుల వేతనాలకే సరిపోవడం లేదని కొందరు కార్యదర్శులు వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ పంచాయతీల నిర్వహణ తమకు భారంగా మా రిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక, తాము ఖర్చు చేసిన డబ్బులు తిరిగి రాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలుపుతున్నారు.

**-స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అవస్థలు**

పంచాయతీలకు నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్లు మండల స్థాయి అధికారులు కావడంతో వారు తమ సొంత కార్యాలయాల్లోని పనులకు పరిమితమవడం, ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో బిజీగా ఉండడం ఇలా అనేక కారణాలను సాకుగా చూపుతూ..పంచాయతీలకు హాజరుకాని పరిస్థితి నెలకొంది. దీంతో పంచాయతీ కార్యదర్శులపై ఆజమాయిషీ లేకపోవడం వల్ల వారు ఇష్టానుసారంగా వ్యవహరించడంతోపాటు..సమయపాలన పాటించడం లేదని, తమ సమస్యలను పట్టించుకునే నాథులే కరువయ్యారని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాల్లో ప్రతి 500 మంది జనాభాకు ఒకరు చొప్పున నియమించిన మల్టీపర్పస్ వర్కర్స్ కు గత నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో గ్రామ పారిశుద్ధ్య పనులు చేసేందుకు విముఖత చూపుతున్నట్లు తెలుస్తుంది. గత సర్పంచుల కాలంలో వారి వేతనాల విడుదల ఆలస్యం అయినప్పుడు కార్మికులకు సొంత నిధులు వెచ్చించి పనులు చేయించేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. దీంతో గ్రామాల్లో చెత్త సేకరణ, మురుగు తొలగింపు, వీధిలైట్ల మరమ్మత్తు, నీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అదేవిధంగా గత ప్రభుత్వ హాయంలో లక్షలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డ్ లు, సెగ్రిగేషన్ షెడ్డులు ఆకతాయిలకు అడ్డగా మారాయి. మం దు బాబులకు కేరాఫ్ అడ్రస్సుగా చెత్త వేరు చేసేందుకు ఏర్పాటుచేసిన సెగ్రిగేషన్ షెడ్లు నిలుస్తున్నాయి. సుమారు 20 లక్షల వ్యయంతో నిర్మించిన స్మశాన వాటికల వసతుల లేమి పంచాయతీల నిర్వహణ లేని కారణంగా పలు గ్రామాల్లో నిరుపయోగంగా మారాయి.

**పంచాయతీలను నిత్యం సందర్శించాలి: నారాయణరావు జిల్లా పంచాయతీ అధికారి**

గ్రామపంచాయతీలకు నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా నిరంతరం ఆయా గ్రామాలను సందర్శించాలి. పల్లెల్లో జరుగుతున్న పనులను పర్యావేక్షిస్తూ..ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశాలిచ్చాం. వారు కార్యదర్శులను సమన్వయపరుచుకుంటూ పారిశుద్ధ్యం, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పాం. ప్రతి రెండు నెలలకోసారి గ్రామ సభలను నిర్వహించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

# కట్టుదిట్టంగా పోలింగ్ నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారిఇలా త్రిపాఠి
- ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ పూర్తి
- 7 రూట్స్ ద్వారా 17 పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సామాగ్రి
- వాహనాల్లో సామగ్రితో కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది
- అన్ని కేంద్రాల్లో పటిష్ఠ భద్రత
- ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్.
- పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- పట్టభద్రులు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అధికారులను సూచించారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ (రెవెన్యూ)సిహెచ్ మహేందర్ జీ,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ సత్య పాల్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..డిఆర్సీ సెంటర్ లో ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన ఏపీఓ,పిఓ,ఓపిఓ,మైక్రో అబ్జర్వర్లు,సెక్టోరల్ జోనల్ అధికారులు పోలింగ్ లో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు.కలెక్టరేట్ లో డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సెంటర్లో 5 కౌంటర్లను ఏర్పాటు చేసి 17 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి 7 రూట్స్ ద్వారా 12 లోకేషన్ లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని తరలించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలో జిల్లాలో 20 మంది పిఓలు,20 మంది ఏపీఓలు,40 మంది ఓపిఓలు,20 మంది మైక్రో అబ్జ ర్వర్లు,ఏడు రూట్లకు గాను తాహశీల్దార్,ఎంపీడీఓ స్థాయి అధికారులను ఏడు సెక్టార్ జోనల్ అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, మెటీరియల్ పరిశీలించుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు తెలిపారు.52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పేపర్ బ్యాలెట్ ఓటింగ్ విధానం అర్థమయ్యే రీతిలో ఓటర్లకు తెలియ పరచాలని పేర్కొన్నారు. ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ మళ్ళీ ఇంకొకరికి ఇవ్వకూడదని అలా ఇస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్,సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు.వృద్ధులు,గర్భిణిలుదివ్యాంగులు క్యూలైన్లో వేచి ఉండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ, ముగిసిన తదుపరి మెటీరియల్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఫారం 16,పిఓ డైరీ పక్కాగా రాయాలని తెలిపారు.ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం నమోదుపై సెక్టోరియల్ అధికారులు నివేదిక ఇవ్వాలని,పోలింగ్ ముగిసిన తదుపరి పురుషులు,మహిళా ఓటర్లు పై నివేదిక ఇవ్వాలని పిఓ లను ఆదేశించారు.

సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని రాత్రికి పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఉదయం 7 గంటలకు ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని,తదుపరి సీల్ వేసి పోలింగ్ ప్రారంభించాలని స్పష్టం చేశారు.ఓటు హక్కు వినియోగం రహస్యపద్ధతిలో జరుగుతుందని,బహిర్గతం చేయడం నిషేదమని అన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణాయుధాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు.ఓటు హక్కు వినియోగంలో బాలెట్ ఫోటోలు తీయడం నేరమని కలెక్టర్ తెలిపారు.ఓటర్లు పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్ పెన్ తో మాత్రమే నంబర్లు వేయాలని సూచించారు.27 తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది.జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ రాంపతి,కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్,కలెక్టరేట్ తాహశీల్దార్ శివకుమార్, ములుగు తహశీల్దార్ విజయభాస్కర్,అప్పని జయదేవ్,సెక్టోరల్ జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి

**బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్**

**మరిపెడ,మే26( ప్రజా జ్యోతి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇతర పార్టీల అభ్యర్థుల వలే కాకుండా 35 సంవత్సరాలుగా పార్టీకి కట్టుబడి నిజమైన కార్యకర్తగా పనిచేస్తున్న ఉన్నత విద్యావంతుడు పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగిన నాయకుడు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మన ఇంట్లో మనిషిగా కలిసిపోయే నాయకుడని, సమస్య ఏదైనా శక్తి వంచన లేకుండా పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడని అటువంటి నాయకుడిని శాసన మండలికి పంపించాలని అన్నారు. నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శాసనమండలి మన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు బ్యాలెట్ పేపర్ లోని సీరియల్ నెంబర్ 1 ప్రక్కన బాక్సులో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారి పేరు,ఆ పక్కన బాక్సులో, ప్రేమేందర్ రెడ్డి గారి ఫోటో ఉంటుందని ఫోటో పక్కన బాక్స్ లో 1 అంకె వేయాలని కోరారు. మీతో పాటు మీ పరిచయస్తులకు కూడా తెలిపి ఓటు వేయించ గలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు సొంటి రజినీ కాంత్ గౌడ్,సురేష్ ,నాగరాజు, కుమార్ ,పాల్గొన్నారు.



## క్షుణ్ణంగా వాహన తనిఖీలు

**వెంకటాపురం మే 26 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం నూగురు గ్రామం వద్ద163వ జాతియ రహదారిపై వెంకటాపురం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రాచలం, చర్ల వాజేడు, చతిస్గఢ్, ఏటూరు నాగారం, నుండి వచ్చి పోయే వాహనాలను ఆపుతూ క్షుణ్ణంగా పరిశీలించారు.అపరిచిత వ్యక్తుల గురించి సమాచారాన్ని తెలుసుకుంటూ, మండలంలోని గ్రామాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని అన్నారు.వాహన ద్రవీకరణ పత్రాలను పరిశీలించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు.

## ప్రజల గొంతుకని దీవించండి

* తీన్మార్ మల్లన్న గెలిపించండి
* కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు

**మొగుళ్లపల్లి ఏప్రిల్ 26ప్రజాజ్యోతి:** ప్రజల తరపున నిరంతరం పోరాడే తీన్మార్ మల్లన్నను నేడు జరగబోయే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తమరి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకొని..ప్రజల పక్షాన పోరాడే గొంతుకని దీవించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజాస్వామ్యం తరపున పోరాడిన వ్యక్తి నేడు కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచారన్నారు. గత పది ఏండ్లుగా అన్ని రంగాలలో వైఫల్యం చెందిన రాష్ట్రంలోని బీఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి నాయకులకు బుద్ధి చెప్పేందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు దోహదపడతాయని, పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును తీన్మార్ మల్లన్నకు వేసి ప్రజల పక్షాన మాట్లాడే గొంతుకను శాసనమండలిలో నిలపాలన్నారు. ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని, శాసనమండలిలో సైతం కాంగ్రెస్ గొంతుక ఉంటేనే ప్రజలకు న్యాయం చేకూరుతుందన్నారు. పట్టబద్రులంతా ఆలోచించి..మోసపూరిత మాటలకు మోసపోకుండా ప్రశ్నించే గొంతుకగు తీన్మార్ మల్లన్నను గెలిపించి తెలంగాణ అమరవీరుల ఆశయాలకు బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**వాజేడు, మే 26, ప్రజాజ్యోతి:** వాజేడు మండల మీడియా అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం వాజేడు మండల కేంద్రంలో ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వడ్లూరి వరప్రసాద్(సాక్షి విలేఖరి), అధ్యక్షుడిగా అరికిళ్ల వేణుబాబు(ఆంధ్రప్రభ విలేకరి), కార్యదర్శిగా జెజ్జరి దామోదర్(నవతెలంగాణ విలేఖరి), ఉపాధ్యక్షులుగా ఎస్.కె మహబూబ్ పాషా(విశాలాంధ్ర), కోశాధికారిగా అనుముల కృష్ణారావు(హెచ్ఎంటీవీ)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అరికెళ్ళ వేణు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత మృతి

**భూపాలపల్లి బ్యూరో మే 26 (ప్రజా జ్యోతి):** మహాదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందిన తేజస్విని భర్త మడక తిరుపతిరెడ్డి అనువారు నిరంతరం భార్య అయిన తేజస్విని తో గొడవలు పెడుతూ మానసికంగా వారి కుటుంబం వేధిస్తూ ఉండటంతో విసుగు చెందిన తేజస్విని శనివారం రోజున సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడింది విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం నిమిత్తం ఎంజీఎం కు తరలించి వైద్యం అందిస్తున్న క్రమంలో వివాహిత తేజస్విని శనివారం రోజున సాయంత్రం 10:30 గంటల సమయంలో మృతి చెందారు. మృతురాలి తండ్రి బాపురెడ్డి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి కుటుంబ సభ్యులపై విచారణ చేస్తున్నట్టుగా ఎస్సై పవన్ కుమార్ పేర్కొన్నారు.

## బెల్లి లలితక్క ఆశయాలను కొనసాగిస్తాం

టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్.

భువనగిరి,మే 26(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో అమరవీల స్తూపం వద్ద బెల్లి లలిత చిత్రపటానికి తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో,తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటనే జీవితంలో మలుచుకొని చివరి శ్వాస వరకు,స్వరాష్ట్రం కోసం తెలంగాణ అస్తిత్వం కోసం, ఉద్యమించిన,వీర



వనిత, నిరుపేద కుటుంబంలో పుట్టి పొట్టకూటికోసం పత్తి మిల్లులో పనిచేసి,అక్కడ కార్మికుల హక్కుల కోసం సిఐటియులో చేరి కార్మిక హక్కులను సాధించింది,ఫ్లోరైడ్ తో బాధ పడుతున్న ప్రజలను తన పాట ద్వారా చైతన్యపరిచి,1996లో ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటు చేశారు ఈ నేపథ్యంలో 1997 మార్చి 8న బోనగిరిలో జరిగిన దగబడ్డ తెలంగాణ సభలో పెల్లి లలితక్క కీలక పాత్ర పోషించింది ఆ తర్వాత సూర్యాపేట జిల్లాలో తెలంగాణ మహాసభలో తన పాట ద్వారా జనాలను చైతన్యపరిచింది, తన ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది దుండగులు ఆమెను హతమార్చడం జరిగింది,తెలంగాణ ప్రభుత్వం బెల్లి లలితక్క కుమారుడిని ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, ట్యాంక్ బండ్ పై బిళ్ళలు తప్ప విగ్రహం ఏర్పాటు చేయాలి, అమరవీరుల కుటుంబాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలనీ కొనియాడారు,ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామ చంద్రయ్య,బెల్లి లలిత కుటుంబ సభ్యులు, బెల్లీ సూర్యప్రకాష్, గాయకురాలు వెన్నెల,మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ (తాహెర్),ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం పిట్టల బాలరాజ్ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు ఘనంగా నివాళులర్పించారు.

## విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వివాహ పరిచయ వేదిక...

భువనగిరి,మే 26(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా రాయిగిరి గ్రామం నందు తంగళ్ళపల్లి వ్యవసాయ బావి వద్ద విశ్వకర్మ ఫౌండేషన్ హైదరాబాద్ అడ్లూరి రవీంద్రా చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ ఉచిత వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి సి సి డెలికెట్ తంగళ్ళపల్లి రవికుమార్ భువనగిరి మున్సిపల్ 35 వ వార్డ్ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీ వాణి





ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ సరైన సమయంలో పెళ్లిళ్లు చేసుకోవడం అవసరము అని వివాహ పరిచయ వేదికను పెట్టామని దీనిని అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి వచ్చిన వారికి భోజన వసతులు ఏర్పాటుచేసిన తంగళ్ళపల్లి రవికుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 300 కుటుంబాలకు పైగా పాల్గొన్నారు.వారి యొక్క పూర్తి వివరాలను తెలియపరుస్తూ వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘువర్ధన్ చారి, దళిత సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య,పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్న కృష్ణయ్య,అనసూరి శంకరా చార్యులు రిటైర్డ్ ఈసిఐఎల్, పెరికేటి యాదగిరి చారి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, రాగి శోభన్ బాబు తెలంగాణ సెక్రటేరియట్ ఆఫీసర్, అనసూరి రఘువీర్ దూరదర్శన్ ఫౌండేషన్ సభ్యులు,రంజిత్,కొలనూరు శ్రీనివాస్,సంకోజు రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మతోన్మాద బిజెపిని ఓడించాలి

కోదాడ టౌన్ మే 26(ప్రజా జ్యోతి)

నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ సీపీఐ కార్యాలయంలో



నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో ,దేశంలో మతోన్మాద బిజెపి టిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని లౌకిక ప్రజాస్వామ్యవాదులు ఈ ఎన్నికల్లో అవినీతికి వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా ఓట్ చేయాలన్నారు.రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న చట్టసభల్లో పోరాటానికి పేద ప్రజలకు ఆయుధంగా ఉంటారని అలాంటి వ్యక్తులను చట్టసభలు పంపాల్సిన బాధ్యత పట్టభద్రులు పైన ఉందన్నారు.మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనిఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, నాయకులు ఎస్కే జానీ, ఉప్పతల శ్రీనివాస్, మోసిన్, సట్టు అంజమ్మ, జానీ, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఎల్.సి ఎన్నికలకు సర్వం సిద్ధం

వాహనాల్లో సామగ్రి తో కేంద్రాలకు వెళ్లిన సిబ్బంది.

అన్ని కేంద్రాల్లో పటిష్ఠ భద్రత: జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 26 (ప్రజాజ్యోతి):

శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక కు సర్వం సిద్ధమని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.ఆదివారం కలెక్టరేట్ లో పట్టభద్రుల ఉప ఎన్నిక డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్.పి.రాహుల్ హెగ్డే,అదనపు కలెక్టర్లు సి.హెచ్.ప్రియాంక,బి.ఎస్.లత,అదనపు ఎస్.పి నాగేశ్వర రావు లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందని అలాగే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో 16 సెక్టార్ అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన 71 టేబుల్స్ ద్వారా పోలింగ్ బాక్స్ లు,ఎన్నికల సామగ్రి ఎన్నికల సిబ్బందికి అందించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా 71 కేంద్రాల్లో నిరంతరం వెబ్ కాస్టింగ్ అలాగే 19 క్రిటికల్ కేంద్రాల్లో బయట కూడా వెబ్ కాస్టింగ్ చేపట్టామని అన్నారు.సూర్యాపేట డివిజన్ లోని 31 కేంద్రాల్లో మహిళ ఓటర్లు 17081,పురుష ఓటర్లు 9071,కోదాడ డివిజన్ లోని 22 కేంద్రాల్లో మహిళ ఓటర్లు 8120,పురుష ఓటర్లు 4065,హుజూర్ నగర్ డివిజన్ లోని 18 కేంద్రాల్లో 8975,పురుష ఓటర్లు 4185 మొత్తం 51497 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.ముందుగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉ



ద్యోగులకు కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు.29 ప్రాంతాల్లో 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 16 మంది తహశీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించామని అలాగే 340 మంది సిబ్బందిని ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించామని తెలిపారు.పోలీసు బందోబస్తు నడుమ రూట్ల వారీగా వాహనాల్లో ఎన్నికల సామగ్రితో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు పంపించడం జరిగిందని అన్నారు.మూడు డివిజన్లలో 22 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్నచోట జెంబో పోలింగ్ బాక్సులు,అలాగే మిగతా చోట పెద్ద



పోలింగ్ బాక్సులు వినియోగిస్తున్నామని తెలిపారు.అంతకు ముందు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు,పి.ఓ,ఏ.పి.ఓ లకు ఎన్నికల విధివిధానాల పై పలు సూచనలు,సలహాలు అందచేసి ఎన్నికలు పారదర్శకంగా జరగాలని,సిబ్బంది అందరూ సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి. సి.ఈ.ఓ అప్పారావు,ఆర్.డి.ఓ వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాస్,ఎల్.డి.ఎం.బాపూజీ, తహాశీల్దార్లు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు వేయండి ఇలా..

-నేడే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు

-బరిలో ఉన్న అభ్యర్థులందరికీ ఓటు వేయొచ్చు

-"ప్రాధాన్యత అంకె ఇవ్వకుండా మిగతావి ఇస్తే ఆ ఓటు చెల్లదు

-అధికారి ఇచ్చిన పెన్నునే ఉపయోగించాలి

నిడమనూరు,మే26(ప్రజాజ్యోతి): వరంగల్-ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం జరగనుంది. ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారు. ఈ ఉప ఎన్నిక బ్యాలెట్ పేపర్ పద్ధతిన నిర్వహిస్తున్నారు. అయితే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇతర సాధారణ ఎన్నికలకు ఓటు వేసే విధానంలో చాలా తేడా ఉంటుంది. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నిక ల్లో ఓటు వేసే క్రమంలో ఈవీఎంలను వాడ తారు. ఆ ఎన్నికల్లో అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు ఉంటుంది. ఒకే అభ్యర్థికి ఓటు వేయాల్సి ఉంటుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అందుకు భిన్నం గా ఉంటాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థు లందరికీ ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేసే అవకాశం ఓటర్లకు ఉంటుంది.

-ప్రాధాన్యత క్రమంలోనే ఓటు..

- ప్రతి ఓటరు బరిలో ఉన్న మొత్తం అభ్యర్థుల్లో ఒక్కరికి లేదా కొందరికి లేదా అందరికీ ఓటే యవచ్చు.

-కేవలం అంకెలు మాత్రమే ఆ బాక్సులో ప్రాధాన్యత క్రమంలో వేయాల్సి ఉంటుంది.

-మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తేనే ఆ ఓటు చెల్లుబాటు అవుతుంది.

-ఏ వ్యక్తికైతే మొదటి ప్రాధాన్యత ఓటు వేస్తా రో ఆ వ్యక్తి బ్యాలెట్ పేపర్ వరుసలో ఏ నంబర్లో ఉన్నా కూడా.. బాక్సులో 1 అనే అంకె వేయాల్సి ఉంటుంది.

-1, 2, 3, 4, 5 ఇలా ప్రాధాన్యత క్రమంలో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటు వేయాలి.

కేవలం ఒకరికి కూడా ఓటేయొచ్చు.

-పోటీలో ఎంత మంది అభ్యర్థులు ఉన్నా అందులో 40వ సీరియల్ నంబర్లో ఉన్న అభ్యర్థికి ఒక్కరికే ఓటు వేయాలంటే ఆ అభ్యర్థికి ఎదురుగా ఉన్న బాక్సులో 1 అని ఓటు వేసి మిగతా వారికి వేయకున్నా ఆ ఓటు చెల్లుతుంది.

-1వ నంబర్ ప్రాధాన్యత ఓటు వేయకుండా 2, 3, 4 నంబర్లతో ఓట్లేస్తే ఆ ఓటు చెల్లదు.

-తప్పనిసరిగా 1 నుంచి సీరియల్గా మాత్రమేఓటు వేయాలి.

-ఒక అభ్యర్థికి ఒక అంకెను మాత్రమే వేయాలి.

-అంకెలను తెలుగులో కానీ, ఇంగ్లీష్ లో, ఇతర భాషాల్లో వన్, టు, త్రీ అని పదాలు, అక్షరాల్లో రాయకూడదు.

-బ్యాలెట్ పేపర్ పై ఎలాంటి సంతకాలు చేయకూడదు.

-వేలిముద్ర వేయకూడదు.

-అభ్యర్థికి ఎదురుగా ఉన్న బాక్సులో రైట్ గుర్తు, ఇంటూ వంటి ఎలాంటి గుర్తులు పెట్టిన ఓటు చెల్లకుండా పోతుంది.

-ఓటు వేసే విధానం..


-ప్రతీ అభ్యర్థికి ఎదురుగా పార్టీ పేరు లేదా స్వతంత్ర అభ్యర్థి అని రాసి ఉంటుంది.

- పార్టీల గుర్తులు ఉండవు.

-అభ్యర్థి పేరు ఎదురుగా ఖాళీ బాక్స్ ఉంటుంది.

-పోలింగ్ అధికారి ఇచ్చిన పెన్నుతో మాత్రమే ఓటరు తన ఓటు వేయాల్సి ఉంటుంది.

-అభ్యర్థి పేరు ఎదురుగా ఖాళీ బాక్సుల్లో పెన్నుతో కేవలం నంబర్ మాత్రమే




వేయాల్సి ఉంటుంది.

-సొంత పెన్నుతో ఓటు వేయొద్దు..

-బ్యాలెట్ లో ఓటర్ ఓటు వేసేటప్పుడు సొంత పెన్నుతో ఓటు వేయరాదు.

-అలా వేస్తే ఓటు చెల్లదు.

-ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు మరో అభ్యర్థికి ఇచ్చినా ఆ ఓటు చెల్లదు.

-ఒకరికి 1వ నంబర్ వేసి దాన్ని పదేపదే దిద్దినా ఆ ఓటు చెల్లకుండా పోతుంది.

-బ్యాలెట్ పేపర్ ను బాక్సులో వేయకుండా తీసుకెళ్తే కేసు నమోదు చేస్తారు.

-బాక్సు మధ్యలో మాత్రమే నంబర్ రాయాల్సి ఉంటుంది.

-రిటర్నింగ్ అధికారి ఇచ్చిన ఊదా రంగు స్కెచ్ పెన్నుతో గాక ఇతర ఏ పెన్నులతో రాసినా అది చెల్లుబాటు కాదు.

-ఏ అంకెలు వేయకుండా ఖాళీ బ్యాలెట్ పేపర్ ఇచ్చిన ఆ ఓటు చెల్లుబాటు కాదు.

## విష్ణుపురం వద్ద పట్టాలు తప్పిన గూడ్స్ రైలు బోగీలు

నిలిచిన పలురైళ్లు....,దాహార్తి,ఉక్కపోత తో అల్లాడిన ప్రయాణీకులు

మానవత్వం చూపిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్...

ప్రయాణికులకు ఆహార పదార్థాలు వాటర్ బాటిల్ల పంపిణీ

మిర్యాలగూడ, మే 26, ( ప్రజా జ్యోతి ):

మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం విష్ణుపురం జంక్షన్ వద్ద ఆదివారం మధ్యాహ్నం గూడ్స్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ఆ మార్గంలో పయనించే జన్మభూమి,శబరి ఎక్స్ ప్రెస్ సమీపంలోని స్టేషన్ల వద్ద నిలిపివేశారు. రైల్వే అధికారులు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధ ప్రాతిపదికన రైల్వే మార్గాన్ని మరమ్మతులు చేసే పనిలో నిమగ్నమయ్యారు.గంటల తరబడి నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణికులు నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సికింద్రాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న



విష్ణుపురం రైల్వే స్టేషన్ కు కూతవేటు దూరంలోనే ఇంజన్ నుండి 4, 5 నెంబర్ బోగీలు లూప్ లైన్ నుండి మెయిల్ లైనుకు చేరే క్రాసింగ్ వద్ద రెండు భోగీలు పక్కకు ఒరిగిపోయాయి హఠాత్ సంఘటనతో అప్రమత్తమైన లోకో పైలట్ రైల్ ను నిలిపివేశాడు. దీంతో మరిన్ని బోగీలు పట్టాలు తప్పే ప్రమాదం తప్పింది. గూడ్స్ రైలు కావడంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రైల్వే అధికారులు, సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం అందించి సంఘటన స్థలానికి చేరుకొని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. సికింద్రాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్లే రైళ్ల రాకపోకలు అత్యధికంగా ఉంటాయి. ప్రమాదం మధ్యాహ్నం పూట జరగటంతో అందరూ అప్రమత్తమయ్యారు. ఈ మార్గంలోనే ప్రయాణించే సికింద్రాబాద్ నుండి కేరళ వైపు వెళ్లే శబరి ఎక్స్ ప్రెస్ ను మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో నిలిపివేశారు. విశాఖ నుండి సికింద్రాబాద్ వచ్చే జన్మభూమి ఎక్స్ ప్రెస్ ను పల్నాడు జిల్లా పిడుగురాళ్ల వద్ద నిలిపివేశారు. మిగిలిన రైళ్లను వేరువేరు స్టేషన్లలో నిలిపివేశారు. మధ్యాహ్నం నుండి రాత్రి వరకు రైళ్ళు నిలిచిపోవడంతో ప్రయాణికులు మంచినీరు, ఆహారం కోసం అల్లాడారు ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు ఎండ వేడిమి,ఉక్కపోతతో యాతన పడ్డారు.

మానవత్వం చాటిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ :-

విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు ప్రమాదంతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో గంటల తరబడి నిలిచిపోయిన శబరి ఎక్స్ ప్రెస్ లో ప్రయాణికులు ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు ఎండ వేడిమి కి ఉక్కపోతతో, సరైన ఆహారం, తాగునీరు వసతులు లేక ఇబ్బందులు పడు తుండటం పై సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) తమ ఫౌండేషన్ సభ్యులతో స్టేషన్ కు చేరుకొని ప్రయాణికులకు ఆహార పదార్థాలు, వాటర్ బాటిళ్లు అందజేశారు. మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే తీరుపట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. రైల్వే మార్గాన్ని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించి, ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సుమారు రాత్రి 7 గంటల తర్వాత మరమ్మతులు పూర్తి కావడంతో రైళ్లు యధాతథంగా నడిచాయి. ప్రమాదానికి కారణాలను అధికారులు అన్వేషిస్తున్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదంకై ఆహ్వాన సంఘం ఏర్పాటు

ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)

భువనగిరి,మే 26(ప్రజాజ్యోతి):

జూన్ 15, 16 తేదీలలో రెండు రోజులపాటు భువనగిరి పట్టణ కేంద్రంలో జరిగే సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల జయప్రదంకై ఏర్పాటుచేసిన ఆహ్వాన సంఘం






సమావేశంలో ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న సిపిఎం నాయకత్వానికి పార్టీ సభ్యులకు రాజకీయంగా చైతన్యం కలిగించడం కోసం జూన్ 15,16 తేదీలలో భువనగిరి పట్టణ కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ప్రజా ప్రయోజనకర పథకాలను ప్రజలకు నేరుగా చేరేలా బాధ్యత తీసుకోవాలని, ఎన్నికల సందర్భంగా ఇప్పటివరకు కాలయాపన జరిగిన,ప్రస్తుతం ప్రజా సమస్యలను నియోజకవర్గాల వారీగా అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని వారు అన్నారు.ఈ నేపథ్యంలో సిపిఎం నాయకత్వానికి, పార్టీ సభ్యులకు రాజకీయ చైతన్యం కలిగించి, గ్రామీణ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర కార్యక్ర మాలను రూపొందించి ప్రజా పోరాటాలను నిర్వహిం చడం కోసం భవిష్యత్ ప్రజా ఉద్య మాలను ఉధృతం చేయడం కోసం ఈ శిక్షణా తరగతులు ఉపయోగ పడతాయని వారు అన్నారు. అదేవిధంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించే సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులకు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, విద్యావంతులు, వ్యాపారస్తులు సహకరించి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు కోరారు.అనంతరం శిక్షణ తరగతుల ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గద్దె నరసింహ,అధ్యక్షులు బట్టుపల్లి అనురాధ, ప్రధాన కార్యదర్శి మాయ కృష్ణ, చీఫ్ ప్యాటరన్స్ గా సంగు నరేందర్, సంగు రమాదేవి,ఉదయగిరి మధుమోహన్,పోకల దయా నంద్,జిట్టా ధనాపరెడ్డి, ఉపాధ్యక్షులు గంధమల్ల మాతయ్య,బందెల ఎల్లయ్య ఓవల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్,దాసరి మంజుల కార్యదర్శులుగా బండి రవి పర్వతి,బాలకృష్ణ,దండు గిరి కల్లూరి నాగమణి, కొండెం నాగభూషణం, ప్రచార కార్య దర్శులు కొలుపుల వివేక్, వనం రాజు,చింతల శివ ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ,సభ్యులు దయ్యాల నరసింహ,గడ్డం వెంకటేష్, నాయకులు లావద్య రాజు బోడ భాగ్య,లలిత,మాయ రాణి,గీస అంజయ్య, నరాల నరసింహ,గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సాగంటి సిమెంట్ వారి సౌజన్యంతో వాటర్ ట్యాంక్ అందజేత

మఠంపల్లి మే 26 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి మఠంపల్లి కి చెందిన సాగర్ సిమెంట్స్ యాజమాన్యం వారు 5000వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ ను ఆదివారం అందజేశారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ జమీలుద్దీన్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని మావిజ్ఞప్తి మేరకు ఉచితంగా వాటర్ ట్యాంక్ ను అందించిన సాగర్ సిమెంట్స్ ఎండి సమ్మిడి ఆనందరెడ్డి కి, మోహన్ రెడ్డి కి, డిజిఎం హరిదాస్ కి తమగ్రామం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బా రవీందర్ రెడ్డి, పందిరి పుల్లారెడ్డి, చింతల వెంకట్ నారాయణ, మాగం నరసింహారావు, దేవపంగు అచ్చయ్య, కిషన్ నాయక్, పెద్దరాపు పున్నయ్య, సయ్యద్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



## పూర్తిగా కొనుగోలు సెంటర్ల ద్వారా ధాన్యాన్ని సేకరించాం

- అదనపు కలెక్టర్ చంద్రమోహన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే 26** జిల్లాలో ఇప్పటివరకు 307 కేంద్రాలలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేశామని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. ఆదివారం భిక్కనూరు, దోమకొండ మండలాలలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను సందర్శించి పలు సూచనలు చేశారు. ముందుగా బిక్నూర్ మండలంలోని అంతంపల్లి రామేశ్వర పల్లి, బిక్కనూర్ లో కొనుగోలు కేంద్రాలను, జంగంపల్లిలో శాకంబరి రైస్ మిల్లును, దోమకొండలో కొనుగోలు కేంద్రాన్ని, ముత్యంపేటలో నందిని రైస్ మిల్లును పౌర సరఫరాల ఇన్చార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 307 కేంద్రాలలో కొనుగోలు పూర్తయ్యాయని, ఇంకా 43 కేంద్రాలు మాత్రమే మిగిలి ఉన్నాయనీ స్నారు. అందులో కూడా నేడు, రేపు చాలా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. ఆదివారం నాడు 116 లారీలు సమకూర్చి 2, 795 మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు రైస్ మిల్లర్లు అధికంగా అన్ లోడింగ్ పాయింట్లను పెట్టుకొని రోజు 15 నుండి 18 లారీలు దించుకుంటున్నారు. తూకం వేసి సిద్ధంగా ఉంచిన ధాన్యం బస్తాలను తరలించి కేంద్రాలను క్లోజ్ చేయవలసిందిగా నిర్వాహకులకు సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 51,493 మంది రైతుల నుండి రూ.664 కోట్ల విలువ గల 3,01,545 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 90 శాతం మేర అనగా రూ. 572 కోట్లు రైతులు ఖాతాలో జమ చేశామని, 95 శాతం ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తయిందని, మిగతా రైతులకు ఒకటి, రెండు రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని చంద్రమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే 26** కామారెడ్డి మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పోతారం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త గ్యార రాజయ్య తండ్రి మరణించడంతో వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పైడాకుల రాములు, నరసాపురం పోచయ్య శ్రీనివాస్ గౌడ్ పురం శెట్టి రాములు రామస్వామి లింగం స్వామి గౌడ్ పాల్గొన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధార్యాన్ని తెలియపరిచారు వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పంటలకు బీమా అన్నదాతకు కాంగ్రెస్ ధీమా

- మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి బీబీపేట్ మే 26** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1న మొదలయ్యే వానాకాలం సీజన్ నుంచి రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేయడం హర్షణీయమని మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సీజన్ నుంచి రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేయడంతో రైతులకు ఉపశమనం కలగనుందన్నారు. రాష్ట్రంలో ఏటా రెండు సీజన్లలో ప్రకృతి ప్రకోపాలు, ఆకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గత నాలుగేళ్ల నుంచి బిఆర్ఎస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడంతో పంట నష్టపోయిన రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి రూపాయి పంట నష్టపరిహారం దక్కలేదన్నారు బీమా కంటే రైతులకు కట్టే ప్రీమియం ఎక్కువగా ఉందని చెప్పి ఈ పథక అమలును రాష్ట్రంలో నిలిపివేసిందని అప్పటి నుంచి అన్నదాత పండించిన పంటలకు ఎలాంటి బీమా పథకాలు లేకపోవడంతో పంట చేతికొచ్చే సమయంలో ఆర్థికంగా నష్టపోయారన్నారు. దీనిని నివారించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న ఖరీఫ్ సీజన్ నుంచే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని రూ.3,000 కోట్లు సంవత్సరానికి పంటల మీద బీమా పథకం కోసం కేటాయించి రైతులు చెల్లించాల్సిన ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని నిర్ణయించడంతో రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందడానికి ఇదే నిదర్శనమన్నారు పంటలకు బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నందుకు రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి ధన్యవాదాలు తెలుపుతున్నమన్నారు

## మస్కట్ దేశంలో కృష్ణాజివాడి గ్రామ వ్యక్తి మృతి



**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మే 26 (ప్రజా జ్యోతి):-** తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామ నివాసి మస్కట్ దేశంలో ఒమాన్ లోమృతి.తాడ్వాయి మండలం కృష్ణాజీవాడి గ్రామంలోముదిరాజ్ కులానికి చెందిన దాసరి నరసింహులు ,అనే రైతు వయస్సు, 41సం, అతని భార్య తెనుగు దాసరి పద్మ ,వీరికి ఇద్దరు సంతానం కూతురు నందిని 13 సంవత్సరాలు, కొడుకు నిఖిల్, 11 సంవత్సరాలు, మృతుడు దాసరి నర్సింహులు,భార్య ఇద్దరు పిల్లలను పోషించడానికి గ్రామంలో కూలి లేబర్ పనిచేస్తూ జీవనం సాగిస్తుండగా ,నిరుపేదగా ఉన్న తాను ఉండడానికి ,ఉన్న చిన్న ఇల్లు కూలిపోవడంతో ,కిరాయికి ఉంటూ ,పిల్లలు తనభార్య పోషణ కొరకు ,అప్పు చేసుకుని మస్కట్ ఒమన్ దేశానికి , తన భర్త తెనుగు దాసరి నర్సింలు ఉపాధి కోసం ఈనెల 24/4/2824 , ఇంటి నుండి వెళ్ళాడని అతని భార్య దాసరి పద్మ, మాట్లాడుతూ వివరాలు తెలియజేశారు, మస్కట్ ఓమోన్ దేశంలో కంపెనీలో ఆరు రోజులే పని చేశాడని , అటు తరువాత ఈనెల 14వ తేదీన గుబ్రా 18, వీధి ,పెట్రోల్ బంకు సమీపంలో ,యాక్సిడెంట్ అయ్యి చనిపోయినట్టు, తమకు సోషల్ మీడియా గ్రూప్ ద్వారా ,అనాధ శవంగా తెలిసిందని, బాధతో ఏడుస్తూ తెలియజేశారు, తన భర్త దాసరి నర్సింలు, చనిపోయి ఇప్పటికే 12 రోజులు అవుతున్నందున ,అక్కడ దేశం నుండి ఇండియాకు తన భర్త దాసరి నరసింహులు మృతదేహం తొందరగా పంపించాలని ,ప్రభుత్వానికి అధికారులకు వేడుకుంటున్నాను అని తెలియజేశారు , తన భర్త మృతదేహం పంపించడానికి ఖర్చుతో కూడుకున్న పని అని అక్కడ దేశస్థులు తెలిసినరు అని తెలియజేశారు , అందుకోసం దయతలిచి పేదరికంతో ఉన్న మా కుటుంబానికి తమ వంతు ఆర్థిక సాయం గా,ఎవరైనా దాతలు, 9381875268, ఈ మొబైల్ నెంబర్ కు, ఫోన్ పే, గూగుల్ పే ,ద్వారా కానీ, తమ వంతు ,ఆర్థిక సహాయంగా, సహాయం చేయాలని, వేడుకుంటున్నానని తెలియజేశారు , అనంతరం ముదిరాజ్ కుల సంఘ పెద్దమనిషి ,మామిడిల్లా, పెద్ద నరసింహులు ,మాట్లాడుతూ , మృత్యువు తెనూగు, దాసరి నరసింహులు ,కుటుంబం అతి పేద కుటుంబమని , అతని చనిపోయి ఇప్పటికే 12 రోజుల తర్వాత తెలిసిందని , అతని మస్కట్ హొమన్ దేశం నుండి, ఇండియాకు ,మృత్య దేహం రావాలంటే, ఇంకా నాలుగైదు రోజులు సమయం పట్టవచ్చు అని ,అప్పటివరకు అతని భార్య పిల్లలు , బాధతో,ఏడుపుతో, మనోధైర్యం కోల్పోతూ, తిండి తినక ,సరిగ్గా నిద్ర లేక అనారోగ్యంతో ,ఉండడం తో, తీవ్రమైన బాధ కలిగిస్తుందని, దయ తలచి ,అక్కడ దేశం ప్రభుత్వం మరియు ఇండియా ప్రభుత్వం అధికారులు , మృత్యదేహాన్ని తొందరగా పంపించాలని ప్రదేయపడుతూ వేడుకుంటున్నామని తెలియజేశారు .దాసరి ముదిరాజ్ నర్సింలు మరణ వార్త చేదు విషయాన్ని, తెలుసుకున్న, గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలు ,మరియు గల్లి వాసులు, బంధువుల తో , గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి.

# పల్లెల్లో జోరుగా ఉపాధి జాతర..!

- పల్లెల్లో జోరుగా ఉపాధి హామీ పనులు - ప్రతిరోజు వేలాది కూలీల హాజరు
- ఉపాధి హామీ పనులకు ఉత్సాహం చూపిస్తున్న నిరుద్యోగ యువత - జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత







**ఎల్లారెడ్డి మే 26 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు జోరుగా సాగుతున్నాయి. రెండు నెలల నుంచి గ్రామాల్లో కూలీలు ఎండలను సైతం లేక చేయకుండా కుటుంబ పోషణ కోసం ఉపాధి హామీ పథకం పనులకు వెళ్తున్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మొత్తం 10, 425 మంది కూలీలు ఉండగా ఇందులో 5, 116 మంది పురుషులు, 5,309 మంది స్త్రీలు ఉన్నారు. ప్రస్తుతం స్త్రీలు పురుషులు కలిసి మండలంలోని అన్ని గ్రామాలలో సుమారు 4వేల మంది వరకు ఉపాధి హామీ పనులకు హాజరు అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. గతంలో కంటే ఈ ఏడాది ఏప్రిల్ లో ప్రస్తుత మే నెలలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా 46 డిగ్రీల వరకు నమోదు కావడం గమనార్హం. అయినా కూడా పూట గడవాలంటే తప్పనిసరిగా ఉపాధి హామీ పనులకు వెళ్లాల్సిందేనని భావిస్తున్న కూలీలు పనులకు వస్తున్నారు. ఉపాధి హామీ 300 రూపాయలు ఉండగా చేసిన పనిని బట్టి సరాసరి 250 వరకు వస్తుందని కూలీలు చెబుతున్నారు. 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామంలోని కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలకు వెళ్లకుండా ఉండేందుకు గాను మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది ఈ పథకానికి చట్టబద్ధత కూడా కల్పించింది జాబ్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించాలని నిబంధన విధించారు. దీంతో జాబ్ కార్డు లో ఎంతమంది ఉన్నారో అంతమంది కూడా ఉపాధి పనులకు వెళు న్నారు. ముఖ్యంగా జాబ్ కార్డులో పేర్లు ఉన్న నిరుద్యోగ యువత ఉత్సాహం చూపుతూ ప్రతిరోజు ఉపాధి హామీకులకు వెళుతున్నారు. డిగ్రీలు పీజీలు బీఈడీలు తదితర వృత్తి విద్య కోర్సులు చేసిన నిరుద్యోగులు కూడా ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారు. ఆయా కూలీలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో ఉపాధి లభిస్తుంది కేంద్ర ప్రభుత్వం గత ఈడది క్రితం భత్యాన్ని సైతం మరింత పెంచింది. గత మాదిరిగా కాకుండా నూతన సాంకేతిక నిబంధనలు కట్టిన తరం చేయడంతో గ్రామాల్లో పరుల సంఖ్య తగ్గింది. అయినప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు గ్రామాల వారిగా లక్ష్యాన్ని నిర్దేశించడంతో మండల గ్రామస్థాయి, అధికారులు కూలిన సంఖ్య పెంచేందుకు ప్రత్యేక దృష్టి సాధించారు. ఎందుకు అనుకూలంగా ప్రతి గ్రామాల్లో లక్ష్యం మేరకు కూలీల హాజరైన చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో 10వేలకు పైగా ఎల్లారెడ్డి మండలంలోని 31 గ్రామపంచాయతీ వ్యాప్తంగా సుమారు 10,425 మంది కూలీలు ఉండగా ఇందులో ప్రతిరోజు సుమారు 4 వేలకు పైగా కూలీలు ఉపాధి హామీ పనులకు వెళు న్నారు. అయినప్పటికీ కూలీల సంఖ్య మరింత పెంచి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఉన్నతాధికారులు సిబ్బందికి ప్రత్యేక సమావేశాలు ద్వారా దిశ నిర్దేశం చేస్తున్నారు దీంతో పలు గ్రామాలలో ఈజీఎస్ కూలిన సంఖ్య పెరుగుతుంది.

**మండలంలో అత్యధికంగా లక్ష్మాపూర్, హాజీపూర్ తండా.. అత్యల్ప దాల్మక్కపల్లి**

ఎల్లారెడ్డి మండలంలోని 31 గ్రామపంచాయతీ పరిధిలో ఈజీఎస్ పనులకు పని కల్పించడంలో మండలంలో అత్యధిక స్థానంలో లక్ష్మాపూర్ ,హాజీపూర్ తండా స్థానంలో ఉండగా అత్యల్ప దాల్మక్కపల్లి కూలీలు హాజరు అవుతున్నట్లు ఈజీఎస్ అధికారులు తెలిపారు.

**నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత**

జిల్లావ్యాప్తంగా నీటి సంరక్షణ పనులకు అధికారులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు ఎందుకు అనుగుణంగా నీటి నిలువ చెరువులో పూడికలు తీయడం, గ్రామాల్లో పంట కాలువలు , వెడల్పు తీయడం పంట పొలాల వద్దకు కొత్తగా రోడ్లు వేయడం ,రోడ్ల విస్తరణ గుంతలు తవ్వడం, నీటి నిల్వ గుంతలతో పాటు పలు పనులు చేపడుతున్నారు. ఎక్కువ మొత్తంలో రైతులకు ఉపయోగపడే పనులను నిర్వహించడం పై అధికారులు దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కూలీలకు ఉపాధితో పాటు నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇస్తుండడంతో ముందు నీటి సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు ఆశాభావం వ్య క్తం చేస్తున్నారు.

**రాబోయే నెల రోజులు నిరంతరం పని కల్పించేలా..**

జిల్లాలో రాబోయే నెల రోజు ప్రతి గ్రామంలో నిరంతరంగా పని కల్పించుటకు కావలసిన పనులను గుర్తించి సిద్ధంగా ఉంచారు జిల్లాలో ఆసక్తి ఉన్న కూలీలకు దారిని గుర్తించి ఈజీఎస్ పనులకు తీసుకువచ్చేలా అధికారులు ప్రాణానికి రూపొందించి అమలు చేస్తున్నారు మండల వారీగా తక్కువ లేబర్ రిపోర్ట్ అవుతున్న పరిస్థితులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఈజీఎస్ అధికారుల యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో ఒక పని పూర్తికాగానే మరొక పనిని గుర్తించి కూలీలు పనికి వచ్చేటట్లు హాజరు శాతం తగ్గకుండా జాగ్రత్తగా వహిస్తున్నారు ఇప్ప కూలీలు హాజరవుతున్న గ్రామాలలో ఒక పని పూర్తి కాగానే మరొక పనిని గుర్తిస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుత సంవత్సరం యొక్క కుటుంబాలకు వందరోజుల పని కల్పించాలని ఆదేశాల మేరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు గ్రామంలో వారీగా అవసరమైన ప్రాణాలికను రూపొందించి అమలు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు.

**ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయాలి**

ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి హామీ కూలీలకు గ్రామల అభివృద్ధికి ఆయు పట్టుగా మారింది. జిల్లాలో ఎక్కువగా ఉపాధి కూలీలు జనవరి నుంచి జూన్ వరకు పనులకు వస్తున్నారు. దీంతో డిమాండ్ కు తగ్గ పనులు చేపట్టాలని చేపట్టాలంటూ ఉన్న పలువురు కూలీలు. వరి నాట్లు వేయడం కలుపు తీయడం పత్తి పంట సాగుకు విత్తనాలు వేయడం మధ్య మధ్యలో కలుపు తీసి పనులతో పాటు వరి కోతల సమయంలో పత్తి ఏరేందుకు కూలీలు వెళుతుంటారు. డిసెంబరు జనవరి నెలలో కూలీలు వరి నాట్లు వేసేందుకు వెళ్తున్నారు ఆ తర్వాత నుంచి ఉపాధి హామీ పనులకే వెళ్తున్నారు. ఉపాధి హామీ పనులను వ్యవసాయ పనులకు అనుసంధానం చేస్తే బాగుంటుందని పలువురు రైతులు చెబుతున్నారు. వీటివల్ల వ్యవసాయ సాగు మరింత పెరిగి అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి కోరుకుంటున్నారు.

**కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లింపు**

ఎల్లారెడ్డి మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. మార్చి, ఏప్రిల్ నెలలు జరిగిన పనులకు ఉపాధి హామీ కూలీలకు ఏప్రిల్ 29 వరకు తమ పోస్ట్ ఆఫీస్ అకౌంట్లో తోపాటు ,బ్యాంక్ అకౌంట్ ఉన్నవారికి బ్యాంక్ అకౌంట్లో జమచేసి కూలీలకు చెల్లించడం జరిగిందని అధికారులు తెలిపారు. మిగతా పని దినాలకు మే 25 వరకు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరలో చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**కూలీలకు కొత్త నిబంధనలు**

ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తెచ్చింది. గతంలో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలకు తమ గ్రూపులలో ఎంతమంది కూలీలు వచ్చినారో మాస్టర్లలో రోజురోజు సంతకాలు చేసేవారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకురావడం జరిగింది. పని పూర్తయిన తర్వాత ఫీల్డ్ అసిస్టెంట్లు తమ మొబైల్ యాప్ ద్వారా రోజు ఆ గ్రూపులలో ఎంతమంది వచ్చినారు హాజరు తీసుకొని చివరగా గ్రూప్ ఫోటో తీసి ఆన్లైన్ ద్వారా అనుసంధానం చేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల ఎట్టి పరిస్థితుల్లో పని జరిగే ప్రదేశంలో ఎలాంటి అవకతవకలు చేయడానికి వీలు లేదని చెబుతున్నారు.

**ఆసక్తి ఉన్న వారందరికీ పని కల్పిస్తాం..**

ఎల్లారెడ్డి మండలంలో ఆసక్తి కలిగి ఉన్న వారందరికీ ఉపాధి హామీ పథకం కింద పని కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాము. వారందరినీ పన్నుల్లోకి తీసుకువచ్చి గ్రామాల్లో మరింత చేస్తున్నాము. ఈజీఎస్ పథకం కింద అన్ని వర్గాల సహకారంతో కూలీలకు పనులను లక్ష్యం మేరకు చేసేలా ముందుకు వెళు న్నాము. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు చేస్తున్న దేశం నిర్దేశాలను పాటిస్తూ 100 శాతం లక్ష్యం సాధించిన ప్రయత్నాలు చేస్తున్నాము.

## నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ వైద్యధికారి డాక్టర్ సృజన్



**నాగిరెడ్డిపేట్ మే 26(ప్రజా జ్యోతి)** జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నేడు మండల కేంద్రంలోని హాప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యధికారి డాక్టర్ సృజన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు కంటి చూపు పరీక్షలు చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరుచుకో వాలన్నారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడునని ఆయన తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ ప్రవేశానికి ఈనెల 31 వరకు అవకాశం




**ఎల్లారెడ్డి, మే 26, (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని ఆదర్శ పాఠశాల/కళాశాలలో, 2024 -25 విద్యా సంవత్సరానికి గాను ఈ నెల 31 వ తేది వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ పి. సాయిబాబా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపిసి, బైపిసి, సిఈసి, ఎంఈసి గ్రూపులలో ఒక్కో గ్రూప్ కు 40 సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. పదవ తరగతిలో సాధించిన జి పి ఎ మార్కుల ఆధారంగా సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించు కోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు. మీసేవ కేంద్రాలలో సంబంధిత డబ్లుడబ్లుడబ్లు. టీఎస్ మోడల్ స్కూల్స్.కామ్ వెబ్సైట్ ద్వారా ఇంటర్నెట్ పాస్ మెమో తో పాటు ఆధార్ కార్డు ఒక పాస్ ఫోటో తో అప్లై చేసుకోవచ్చును అని ప్రిన్సిపాల్ పి.సాయిబాబా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో అన్ని కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలి

- ఉన్న కోర్సులకు ప్రవేశాలు లేకపోవడంతో పారిశ్రామిక విద్యకు దూరమవుతున్న గ్రామీణ విద్యార్థులు




**ఎల్లారెడ్డి, మే 26,( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో గతంలో కొనసాగిన ట్రేడ్లను కొనసాగించాలని, ఎల్లారెడ్డి మండల ఎంఐఎం నాయకులు అబ్దుల్ రజాక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ....ఎల్లారెడ్డి విద్యార్థి నాయకులు పార్టీల కతీతంగా, రాజకీయ నాయకుల పోరాటాల ఫలితంగా ఎల్లారెడ్డికి 2004 సంవత్సరంలో మంజూరు అయిన ఐటిఐ (ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ) కళాశాల అప్పటినుండి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బాలికల ఐటిఐ కళాశాలలో కొనసాగింది. తిరిగి ఎల్లారెడ్డి లో కొనసాగేలా చేయడంలో నాయకుల కృషి ఎంతో ఉన్నది. 2010 నుండి ఎల్లారెడ్డిలో నడుస్తున్న ఐటిఐ కళాశాలలో 1) ఎలక్ట్రీషన్ 2) టైలరింగ్ 3) ఫిట్టర్ 4) ఎలక్ట్రానిక్ మెకానిక్ 5) కోప, ట్రేడ్లలో 200 మంది విద్యార్థులతో 2014 వరకు విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి నడిపించడం జరిగింది. 2014 లో ఎన్సివిటి (నేషనల్ కౌన్సిల్ ఆఫ్ వొకేషనల్ ట్రైనింగ్) అఫ్లియేషన్ పొంది ఎలక్ట్రీషియన్ (20), ఫిట్టర్ (20), మెకానిక్ డిజల్ (40), కోప (40) మంది విద్యార్థులకు ప్రవేశాలతో గత విద్యా సంవత్సరం వరకు కొనసాగింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 'కోపా' లో 40 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి నామమాత్రముగా నడిపిస్తున్నారు. మిగితా సిబ్బందిని కూడా తొలగించి, కోప సిబ్బందిని మాత్రమే ఉంచారు. అలాగే ప్రిన్సిపాల్ సెలవులో వెళ్లడంతో బిచ్కుంద ప్రిన్సిపాల్ కు ఇంచార్జి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ విషయం స్థానిక నాయకుల దృష్టికి వచ్చిన తర్వాత నాయకులు ఉన్నత అధికారుల దృష్టికి మరియు స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. తాను స్వయంగా ఫిబ్రవరి 14 న వరంగల్ ఐటిఐ ఆర్.డి.డి తో మాట్లాడడం జరిగిందన్నారు. ఆయన స్పందించి 2024 - 25 విద్యా సంవత్సరంలో అన్ని ట్రేడ్లలో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడం జరుగుతొందని తెలపడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుత విద్యా సంవత్సరంలో కూడా కోపా ( కంప్యూటర్ ఆపరేటర్ ఎండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్) ట్రేడ్ లో మాత్రమే అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఈ విషయంపై స్పందించి అన్ని ట్రేడ్ల లో ప్రవేశాలు కల్పించే విధంగా సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి అన్ని ట్రేడ్లలో ప్రవేశాలు కల్పించే లా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తరపున కోరుతున్నట్లు అబ్దుల్ రజాక్ తెలిపారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన ఐటిఐ కళాశాలలో , ట్రెడ్ల తొలగింపు వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పారిశ్రామిక విద్యకు దూరం అవుతున్నారు. వెంటనే ప్రభుత్వం ఎల్లారెడ్డి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ వైపుదృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్తును మార్చేలా అన్ని ట్రెడ్లలో ప్రవేశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపునకు డిమాండ్



సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ముందుకు వెళ్తే ఎన్నికలను అడ్డుకుంటామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సామాజిక ఉద్యమనేత పోచబోయిన శ్రీహరి యాదవ్ తో పాటు వివిధ బీసీ, కుల సంఘాల నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అన్నారు. లోక్ సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని రాజారాం యాదవ్ ఆరోపించారు. ఇప్పటికే ఎన్నికల క మిషన్, అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్.. మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక మాట, తర్వాత మరోమాట. రేవంత్ రెడ్డి రెండు నాల్కల ధోరణిని తప్పుపట్టారు. కులగణన చెయ్యకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఆగమేఘాల మీద స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించాలని అన్నారు. అలాగే కులగణన విధివిధానాల కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయినా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైతే.. జూన్ 8న ఇందిరా పార్కు దగ్గర వేలాది మందితో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని, అప్పుడు కూడా మొండిగా ముందుకు వెళ్ళితే. జూన్ 15న బీసీ, కుల సంఘాలతో సెక్రటేరియట్ ను దిగ్బంధిస్తామని రాజారాం యాదవ్ ప్రకటించారు. దశాబ్దాల సామాజిక వర్గాల న్యాయమైన డిమాండ్ సాధన కోసం తెలంగాణ తరహా మరో పోరాటానికి అంతా సిద్ధం కావాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. వీరశైవ బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ.. తరతరాలుగా ఏ ప్రభుత్వం వచ్చినా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు.

ఇప్పటికైనా మేలుకోకపోతే భావి తరాలు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే బీసీ జనసభ తలపెట్టిన జూన్ 8న మహాధర్నా, 15న సెక్రటేరియట్ ముట్టడికి బీసీ సంఘాలు, కుల సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కోత్వాలు నరేందర్ నాయి, టీ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, ఉమ్మడి మెదక్ జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు పయ్యావుల రాములు యాదవ్, గౌడజన హక్కుల పోరాట సమితి జనరల్ సెక్రటరీ జి సంతోష్ గౌడ్, పద్మశాలి సమాజం శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు.

# శివ కుమార్ యాదిలో...



-అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో శివకుమార్ సంతాప సభ.
-శివకుమార్ కు నివాళి అర్పించిన పలువురు.

రాయపోల్ మే 26 (ప్రజా జ్యోతి): కల్మషం అనేది లేకుండా అందరితో ప్రేమ ఆప్యాయతలతో కలిసి మెలిసి ఉంటూ అనునిత్యం చిరునవ్వులతోనే ఎదుటి వ్యక్తిని పలకరించే దళిత బహుజన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ కార్యకర్త అతిపిన్న వయసులో శివ కుమార్ గుండెపోటుతో ఇటీవల మృతి చెందడంఎవరు ఊహించనిది, తీవ్ర విషాదకరం వారి తల్లిదండ్రుల గర్భశోకం వర్ణనాహితమని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి, ఉమ్మడి దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు అహ్మదీపూర్ రాజు గౌడ్, రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. శనివారం సాయంత్రం రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన బ్యాగరి శివకుమార్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాగరి శివకుమార్ దళిత బహుజన ఉద్యమాలలో, అంబేద్కర్ సేవా సమితి నిర్వహించే ప్రతి కార్యక్రమంలో అలాగే బీఆర్ఎస్ పార్టీలో ఎంతో క్రియాశీలకంగా పనిచేయడం జరిగిందన్నారు. శివకుమార్ పెదాలపై ఎప్పుడు చిరునవ్వు చెరగకుండా ఎవరు ఎక్కడ కనిపించినా నవ్వుతూనే పలకరించేవాడు. అజాతశత్రువుగా ఉంటూ ఎవరితో కూడా శత్రుత్వం పెంచుకోకుండా ఎంతో ప్రేమ ఆప్యాయతతో అందరితో కలిసిమెలిసి ఉండేవాడు. అలాంటి శివకుమార్ 23 యేళ్ల వయసులోనే గుండెపోటుకు గురై ఈ లోకాన్ని విడిచిపెట్టి వెళ్లడం మనందరికీ తీరని లోటు. శివ కుమార్ సోదరుడు రవి కూడా 14 యేండ్ల చిన్న వయసులోనే మృతి చెందడం ఎంతో బాధాకరం. వారి తల్లిదండ్రుల గర్భశోకం తీర్చలేనిది. తల్లిదండ్రులకు కొడుకులు పుడితే ఎంతో సంతోషించేవారు. భవిష్యత్తులో మాకు అలనా పాలన చూసుకొని పోషించి మాకు కర్మకాండలు చేస్తారని భావించే తల్లిదండ్రులు ఎదిగిన కొడుకులు వారి కళ్ళముందు మృతి చెందడం వల్ల అలాంటి తల్లిదండ్రుల బాధ ఊహించలేనిదన్నారు. వారి కన్నీటి దారాలు ఆపలేమన్నారు. కానీ పుట్టిన ప్రతి మనిషి మరణించడం తప్పదని శివకుమార్ కుటుంబ సభ్యులకు మనమందరం అండగా నిలిచి మనోధైర్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులు బ్యాగరి స్వామి,పుట్ట బాలకృష్ణ, రజినీకాంత్, స్వామి, కరుణాకర్, పుట్ట నవీన్, బాలకృష్ణ, లింగం, అజయ్, నవీన్, శ్రీకాంత్, సాయికుమార్, నాగరాజు, వంశీ, రాజు, శేఖర్, రాజు, పర్వ రాములు, సతీష్, విష్ణు, లింగం, దేవరాజ్, భాను ప్రసాద్, భాను,రమేష్, చింటూ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

* విత్తనాలు కొనే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలి
* రైతులకుఅవగాహన కల్పించిన ఏఈఓ లు



రాయపోల్ మే 25 (ప్రజా జ్యోతి): వానకాలంలో రైతులు విత్తనాలు కొనేముందు తగు జాగ్రత్తలు తీసుకొని కొనుగోలు చేసుకోవాలని నాణ్యతలేని నాసి రకం విత్తనాలను కొనుగోలు చేసి పంట నష్టం చేసుకోవద్దని తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ పలు జాగ్రత్తలు సూచించిందని రాయపోల్ ఏఈఓ ప్రశాంత్, రామారం ఏఈఓ స్వర్ణలత, చిన్న మాసాన్ పల్లి ఏఈఓ కవిత లు అన్నారు. శనివారం రాయపోల్ మండలం రాయపోల్, రామారం, చిన్న మాసాన్ పల్లి గ్రామాలలో రైతులకు విత్తనాలు కొనుగోలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వానాకాలం 2024 లో విత్తనాలు కొనేముందు రైతులు లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి.విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు.వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. పంట యొక్క దిగుబడి వచ్చేవరకు పంటకాలం అయిపోయేవరకు బిల్ ( రశీదు ) రైతు దగ్గరనే భద్రపరుచుకోవాలి. రైతులు తీసుకున్న బిల్ ( రశీదు) మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్, రేటు ఉండాలన్నారు.విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలి. గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మేవారి వివరాలు మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన నకిలీ విత్తనలు, లూస్ విత్తనాలు ఎవరైనా అమ్మినచో వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు. తొందరపడి అధీకృత (లైసెన్స్) డీలర్ దగ్గర కాకుండా ఇతరుల దగ్గర విత్తనాలు తీసుకొని ఇబ్బంది పడకూడదని తెలియజేశారు. అలాగే పత్తి రైతులు బోల్ గార్డ్ II ప్యాకెట్ 864 /- రూపాయలు మాత్రమే. రైతులు కొనే విత్తనాలకి సంబంధించి బిల్ ( రశీదు ) తీసుకోవాలని పేర్కొన్నారు. కాబట్టి రైతులు నకిలీ, నసిరకం విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దని పూర్తి అవగాహనతోనే విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

# బందారంలో ఘనంగా బోనాల పండుగ



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : మండల పరిధిలోని బందారం గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు సమర్పించుకున్నారు. మొదటి రోజు గ్రామంలోని రెడ్డి సంఘం తో పాటు వివిధ కుల సంఘాల వారు మహంకాళి అమ్మవారికి, పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివసత్తులతో పంబాల వారి ఆటపాటల మధ్య గ్రామ వీధుల గుండా బోనాలు ఊరేగింపు చేశారు. బోనాల పండుగ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద పచ్చని పందిళ్లతో ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం ముదిరాజ్ కులస్తుల ఇంటి దేవత అయిన పెద్దమ్మ తల్లి ఏడవ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం అమ్మవారికి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు కుల సంఘ సభ్యులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సాయంత్రం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయము బొడ్రాయి, సాయంత్రం దుర్గమ్మ తల్లికి బోనాలు సమర్పించుకుంటారు. అనంతరం దుబ్బుల వారితో దుర్గమ్మ కొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల పెద్దలు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం,బియ్యం అందజేత

మర్కూక్ మే 24(ప్రజాజ్యోతి )సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో నీల రమేష్ ( 40) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు ఆదివారం విషయం తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్,మరియు మధుసూదన్ రెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు, వారితో పాటు కరుణాకర్,సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, సిలివేరి శ్రీకాంత్,ప్రకాష్ తదితరులు ఉన్నారు.



## విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

* మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు



దౌల్తాబాద్ /రాయపోల్ మే 25 ప్రజా జ్యోతి: విత్తనాల ఎంపికలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని తిరుమలాపూర్, దొమ్మాట, దీపాయంపల్లి, ముబారస్ పూర్ తదితర గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు నకిలీ విత్తనాలను వాడి నష్టపోవద్దన్నారు. లైసెన్సులు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.ప్యాకింగ్ లేకుండా సంచులు, బస్తాల్లో ఉన్న విత్తనాలను కొనవద్దన్నారు. డీలర్ నుంచి కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, పంటకాలం పూర్తి అయ్యేంతవరకు భద్రంగా ఉంచుకోవాలని అన్నారు. బయట వ్యక్తుల నుంచి విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని, లైసెన్స్, రసీదు ఇవ్వకుండా విత్తనాలు ఎవరైనా అమ్మినట్లయితే వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ప్రవీణ్, సంతోష్, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు అఖండ విజయం ఖాయం

* దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మాదాసు రాములు గౌడ్



రాయపోల్ మే 26 (ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మాదాస్ రాములు గౌడ్ అన్నారు, ఈనెల 13న జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో నీలం మధు ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ అధ్యక్షులు మాదాసు రాములు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలు వారిగా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ ల నాయకుల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని మాదాసు రాములు గౌడ్ పేర్కొన్నారు

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



చిన్నకోడూర్,మే26(ప్రజాజ్యోతి): మండల పరిధి రాముని పట్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ దీప నైవేద్యలతో కొబ్బరికాయలు పూలు పండ్లు ఫలహారాలతో పోచమ్మ తల్లి బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండి నీలకంఠేశ్వర స్వామి కల్యాణోత్సవం ప్రారంభం

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట పట్టణంలోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర ఆలయ 33 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నమని నీలకంఠ సమాజం అధ్యక్షుడు గుండ్ల యోగేశ్వర్ అన్నారు.సిద్దిపేట గౌరీ నీలకంఠేశ్వర ఆలయంలో నీలకంఠం సమాజం నాయకులతో కలిసి సోమవారం ఆయన మాట్లాడుతూ సోమవారం రోజున గణపతి పూజతో ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు బుధవారం రోజు జరిగే గౌరీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవముతో ముగుస్తుందన్నారు సోమవారం రోజున గణపతి పూజ నవగ్రహ పూజ నందీశ్వర పూజ గౌరీ పూజ అభిషేకం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బుధవారం రోజున గౌరీ నీలకంఠేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. తదనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని. సాయంత్రం ఐదు గంటలకు రథోత్సవం ప్రారంభం అవుతుందన్నారు. సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వాహనదారులకు తప్పని తిప్పలు...

* ప్రభుత్వ బిల్లులు కాజేసి రోడ్డును మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్
* నెలలు గడుస్తున్న పారిశ్రామిక వాడ రోడ్డును పట్టించుకోని కాంట్రాక్టర్
* పారిశ్రామిక వాడల రోడ్డు పేరుతో లక్షలు కొల్లగొడుతున్న కాంట్రాక్టర్



మనోహరాబాద్, మే 26 ( ప్రజా జ్యోతి ) మండలంలోని కళ్ళకల్ ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక వాడలో గుంతల మయంగా మారిన రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో వాహనదారులకు తప్పని తిప్పలు. పారిశ్రామిక వాడ నుంచి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే రోడ్డు గుంతల మయంగా ఉండటంతో పలు ప్రమాదాలకు గురవుతున్నారు. నేలలు గడుస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డున ఆదమర్చి నిర్లక్ష్యం వహిస్తున్నాడని. పలువురు వాహనదారులు పరిశ్రమలలో పనిచేసే కార్మికులు గుంతల రోడ్డు పై వెళ్లలేక పోతున్నామని పలువురు ఆరోపిస్తున్నారు. టి ఎస్ ఐ ఐ సి రోడ్డు వెయ్యాలని పారిశ్రామిక వాడలో ఓ కాంట్రాక్టర్కు అప్పయ్యప్పగా మట్టి పోసి బిల్లులు కాజేసీ కాంట్రాక్టర్ తప్పించుకున్నాడని పలువురు వాపోతున్నారు. నిత్యం పరిశ్రమలకు కార్మికులు పరిశ్రమ యజమానులు రావాలంటే రోడ్డు మార్గాన్ని చూసి జంకుతున్నారు. పరిశ్రమలకు కార్మికులు సమయానికి రాలేకపోతున్నారని పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం వేల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కాంట్రాక్టర్ను ఏర్పాటు చేస్తే రోడ్డు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రోడ్డు వేయకుండా మధ్యలోని వదిలేయడంతో గుంతల మయంగా మారి. పలు వాహనాలు పాడవుతున్నాయని సమయానికి పరిశ్రమలకు రాకుండా ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలకు కష్టాలు తప్పడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ బిల్లులు కాజేసి రోడ్డు వేయకుండా మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇప్పలగూడెం హనుమాన్ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు



మర్కూక్ మే 26(ప్రజాజ్యోతి ) సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో ఆదివారం హనుమాన్ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం ఆలయంలో పుణ్యాహవచనం,గణపతి పూజ,అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కూక్ మండల వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని,హనుమాన్ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఆలయ వార్షికోత్సవ వేడుకలు సహకరించిన ప్రతి ఒక్కరికి దేవదేవుళ్ళ ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటూ,ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలని, దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రసన్న సుధాకర్ రెడ్డి,నాయకులు సోక్కులా బాల్ రెడ్డి సిద్ది రెడ్డి,హనుమాన్ స్వాములు గ్రామ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే కొత్త కల్వర్టులను నిర్మించాలి

– మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు హెచ్ సత్తయ్య కార్యదర్శి పి రఘురాం







**దోమ మే 26 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గంజిపల్లి రహదారి మధ్యలో ఉన్న పెద్ద వాగు కల్వర్టు చాలా రోజులుగా గుంతలు పడి కంకర తేలియున్నది ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులకు వాహనదారులకు చాలా ఇబ్బందిగ్గా తయారైంది ముఖ్యంగా వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారు. ఇక్కడ ఎన్నోసార్లు వాహనదారులు కింద పడటం జరిగింది. మళ్లీ ఇప్పుడు ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైంది కావున ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు గానీ ఆ చుట్టుపక్కల గ్రామస్తులు గాని చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అదేవిధంగా బ్రాహ్మణపల్లి బుద్లాపూర్ వెళ్లే దారిలో గ్రామానికి సమీపంలో ఉన్న వాగు కూడా చాలా గుంతలు పడి కంకర తేలియున్నది, దీనితో ప్రయాణికులు చుట్టుపక్కల గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే ఈ వాగులకు కొత్త కల్వర్టులను నిర్మించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు హెచ్ సత్తయ్య, కార్యదర్శి పి రఘురాం కోరడం జరిగింది. లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన చేపడుతామని డిమాండ్ చేయడం జరిగింది.

# పీఆర్‌టీయు సభ్యత్వం ఒక వరం లాంటిది

– రాణి టీచర్ కుటుంబానికి పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్రశాఖ లక్ష రూపాయలు చెక్కు అందజేత



**బషీరాబాద్ మే 26 ప్రజా జ్యోతి** పిఆర్‌టియుటిఎస్ బషీరాబాద్ మండల కార్యవర్గ సభ్యురాలు "రాణి" టీచర్ మే ఒకటో తారీఖున ఎలక్షన్ ట్రైనింగ్ పొంది ఇంటికి వెళ్తున్న సమయంలో వడదెబ్బతో అకస్మత్తుగా మరణించడం జరిగింది. వారు పి ఆర్ టి యు సంఘంలో క్రియాశీల సభ్యత్వం పొందియున్న సందర్భంగా వారి కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ, మరియు బషీరాబాద్ మండలం పి ఆర్ టి యు సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు ఆదివారం రోజు "ఒక లక్ష రూపాయల చెక్కును జిల్లా అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మరియు మండల అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు,ఆధ్వర్యంలో టీచర్ భర్త, కూతురుకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పి ఆర్ టి యు సంఘంలో సభ్యత్వం ఒక వరం లాంటిది. పి ఆర్ టి యు సంఘం సభ్యులను ఒక కుటుంబ సభ్యులుగా చూస్తుంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఆదుకోవడం జరుగుతుంది. అని తెలుపుతూ వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావలసిన ప్రయోజనాలు ఏవైతే ఉన్నాయో అన్ని ఇప్పించే బాధ్యత పిఆర్టియు సంఘం చూసుకుంటుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్,గౌరవ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి ,ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ , మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, గౌరవాధ్యక్షులు రవికాంత్ , మండల విద్యాధికారిసుధాకర్ రెడ్డి ,రాష్ట్ర బాధ్యులు మహేష్ కుమార్, ఈశ్వర్, జిల్లా బాధ్యులు హీర్య నాయక్, హన్మంత్ నాయక్, గోవింద్, మండల బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి,మౌలానా, యాదగిరి,భీమప్ప మధుసూదన్ గౌడ్,సురేస్ బాబు,రవీందర్ శ్రీనివాస్ మరియు యాలాల, తాండూర్, పరిగి, పూడూర్, కుల్కచర్ల వికారాబాద్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొనడం జరిగింది.

### నగరంలో అతిపెద్ద 'డయాబెటిస్ ఎక్స్ పో-2024'

# నిర్వహించిన మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్



**హైదరాబాద్, మే 26 (ప్రజా జ్యోతి) :** మధుమేహ వ్యాధిని తగ్గించడం, జీవనశైలి మార్పుల గురించి అవగాహన కల్పించడం అనే తన ఆశయంలో భాగంగా డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్(డిఎండిఎస్సీ) ఆదివారం నగరంలో అతిపెద్ద డయాబెటిస్ ఎక్స్ పోను ప్రారంభించి. 10 వేలకు మందికి పైగా పాల్గొన్న ఈ ఎక్స్ పోలో ప్రముఖ వైద్యులు, డయాబెటాలజిస్టులు, రోగులు మధుమేహ ముందస్తు నివారణ చర్యలు, వ్యాధి నిర్వహణలో సంభవిస్తున్న తాజా సాంకేతిక పురోగతుల గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ చైర్మన్, చీఫ్ డయాబెటాలజిస్ట్, ప్రపంచ ప్రసిద్ధి చెందిన డయాబెటాలజిస్ట్ డాక్టర్ వి.మోహన్, డాక్టర్ మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎం.అంజన, ఇతర ప్రముఖుల సమక్షంలో భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, ఏసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎఐజి హాస్పిటల్స్ హైదరాబాద్ చైర్మన్, గ్యాస్ట్రో ఎంటరాలజీ చీఫ్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీస్ చైర్మన్ కె.సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డయాబెటాలజిస్ట్, ఉస్మానియా వైద్య కళాశాల డిపార్ట్ మెంట్ ఆఫ్ మెడిసిన్ మాజీ ప్రొఫెసర్, అధిపతి ప్రొఫెసర్ బికె.సహాయ్ ని డయాబెటాలజీ రంగంలో ఆయన అందించిన అపారమైన సేవలను గుర్తిస్తూ జీవితకాల సాఫల్య పురస్కారంతో సత్కరించారు.

### నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోస్టర్, జెర్సీని

## ఆవిష్కరించిన ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**కూకట్‌పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వారి చేతుల మీదుగా హైదరాబాద్ హయత్‌నగర్‌లోని వర్డ్ అండ్ డీడ్ ఎడ్యుకేషనల్ అకాడమీలో జూన్ 6 నుంచి 8 వరకు జరిగే 47 వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోస్టర్ ను, జెర్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, కోశాధికారి జమీల్, వైస్ ప్రెసిడెంట్స్ కృష్ణ రాజ్ పుత్, చిత్ర షెనోయ్, జాయింట్ సెక్రటరీ సిహెచ్. శ్రీనివాస్, అరుణ్ గౌడ్, రాము మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# గాలి వానకు ఎగిరిపోయిన ఇంటి పై కప్పు రేకులు



**ధారూర్ మే 26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మొమిన్ కుర్దు గ్రామంలో ఆదివారం గాలి వానతో కురిసిన వర్షానికి చకాలి నర్సింలు ఇంటి పై కప్పు రేకులు లేచికిందపడి అన్ని పనికి రాకుండా పోయినాయి.వారు రోజు కూలిపని చేసుకొని జీవనం సాగిస్తున్నారు.వారు అప్పు తెచ్చి నిర్మించుకున్న ఇల్లు ఇలా కావడంతో ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం వర్షానికి తడవడంతో కన్నీరు మున్నీరయ్యారు.మొత్తం మూడు లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని సంబంధిత అధికారులు స్పందించి వారికి ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు కోరారు.ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని లేకపోతే కుటుంబమంతా రోడ్డున పడతారని అన్నారు.

## 'ఆరెకటిక సంఘం' ఆధ్వర్యంలో 'కాంటేకార్ మహేష్' కు సన్మానం



**మౌలాలి, మే 26,(ప్రజా జ్యోతి):** మౌలాలి డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా కాంటేకార్ మహేష్ ఎన్నికైనారు.ఈ సందర్భంగా శనివారం రాత్రి ఆయ నను ఆరెకటిక సంఘం మల్కాజిగిరి కమిటీ నాయకులు కలిసి పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంటేకార్ మహేష్ మాట్లాడుతూ.. తనను గాయత్రీ నగర్ కాలనీ అధ్యక్షుడుగా ఎన్నుకున్న కాలనీ వాసు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై కాలనీ వాసులు ఉంచిన విశ్వాశానికి అనుగుణంగా పని చేస్తానన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను సంబంధిత విభాగాల అధికారులు, పాలకులు దృష్టి కి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాలనీ వాసులందరి సల హాలు, సూచనలు తీసుకుని గాయత్రీనగర్ సమ గ్రాభివృద్ధికి పని చేస్తానని స్పష్టం చేశారు. అదే విధం గా తనపై ఎంతో అభిమానంతో వచ్చి తనను సన్మా నించిన 'ఆరెకటికసంఘం' నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశా రు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతి సేవా కార్యక్రమానికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారం అందిస్తానని కాంటే కార్ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరెకటి క సంఘం మల్కాజిగిరి అధ్యక్షుడు గౌలీకర్ రవీం దర్, ప్రధాన కార్యదర్శి గౌలీకర్ శైలేందర్, సలహా దారు గౌలీకర్ ఆనంద్, యూత్ ప్రెసిడెంట్ గౌలీకర్ దినేష్ కుమార్, జి.భరత్ రాజ్, జీ.హిరాలాల్, జీ. కృష్ణ మోహన్,గౌలీకర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

– డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్




**కూకట్‌పల్లి, మే 26 (ప్రజా జ్యోతి) :** భావితరాలకు మార్గదర్శకంగా ఉండాల్సిన నేటి యువత గంజాయి ఊబిలో చిక్కుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర నాయకుడు ఆనగంటి వెంకటేష్, మేడ్చల్ జిల్లా నాయకుడు శ్రీకాంత్, మండల కార్యదర్శి చైతన్య రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత నిర్ణీత లక్ష్యాలతో ముందుకు సాగాల్సిన వారని, కాగా నేడు గంజాయికి బానిసలుగా మారుతున్నారని, దేశవ్యాప్తంగా ఆల్కహాల్ తరవాత ఎక్కువ మంది గంజాయికి వ్యసనపరులుగా మారుతున్నారని, అందులో ముఖ్యంగా యువత ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఎంటో తెలియని స్థితిలో తల్లిదండ్రులు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన వాపోయారు. రాష్ట్రంలో గంజాయిని నిర్మూలించే విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ గంజాయి విక్రయ దారులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఇటీవలి కాలంలో గంజాయితో పట్టుబడ్డ నిందితుల్లో ఎక్కువగా విద్యార్థులు ఉండటం మరింత కలవర పాటుకు గురిచేస్తోందని, భావితరం గంజాయి ఊబిలో కూరుకుపోతోందని తెలియజేశారు. తొలుత ఆ మత్తుకోసం, అనంతరం దాని ద్వారా ధనం సంపాదించడానికి అడ్డదారులు తొక్కుతూ నేటి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటటూ తల్లిదండ్రులకు తీరని శోభాన్ని మిగులుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం గంజాయిని నిర్మూలించడంలో ఉపేక్షించక మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టి భావితరాలకు బంగారు భవిష్యత్తును నిర్మించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీమాన్ ఉపాధ్యక్షులు మల్లేష్, నరేష్ సహాయ కార్యదర్శి వంశీ, అభి, రాజు కోశాధికారి బన్నీ కమిటీ సభ్యులు టైని, సాయి సాగర్, అనిల్ సాయికుమార్, మురళీ, లక్ష్మణ్, రాజేందర్ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న

# కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,మే26 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 లో చదువుకున్న విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. 2003-04 బ్యాచ్ విద్యార్థులు కార్పొరేటర్ ని పూలమాల వేసి శాలువతో సత్కరించి శిల్డ్ ఇచ్చి ప్రధానం చేశారు. ఈ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..ఒక్కప్పుడు నేను ఇదే పాఠశాలలో చదువుకుని కార్పొరేటర్ స్థాయి కి ఎదిగానని అందుకు నా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎన్నటికీ మరువనని అన్నారు.పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, భవిష్యత్తులో కూడా సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమేనని,అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు..వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, నిర్వాహకులు 2003-4 బ్యాచ్ విద్యార్థులు సురేష్ రాథోడ్, జమ్మయ్య, సురేష్, నర్సింగ్, శ్రీదేవి, లక్ష్మి యాదవ్, రాకేష్, జమీల్, వెంకటేష్, నర్సింహా, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప ఆలయ నిర్మాణానికి

## ఒక లక్ష 69 రూపాయలు

### విరాళంగా అందజేసిన నంది కుమార్ హడ్పత్



**బషీరాబాద్ మే26 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి కర్ణాటక రాష్ట్రం నిడిగుంద గ్రామానికి చెందిన నంది కుమార్ హడ్పత్, వారు 1,00069 రూపాయలు, ఆలయ కమిటీ చైర్మన్ సాయిలు గౌడ్, వారికి అందజేయడం జరిగింది, ఈ సందర్భంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ నంది కుమార్ హడ్పత్ వారికి అయ్యప్ప స్వామి దీవెనలు, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వడ్డె శ్రీనివాస్, పవన్ ఠాకూర్,అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### జీవన్గిలో భీకరమైన

## గాలితో పడిపోయిన కరెంటు స్తంభం

**బషీరాబాద్ మే 26 ప్రజా జ్యోతి** ఉన్నట్టుండి ఒకేసారి ఆదివారం రోజు సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో వాతావరణ మార్పుతో భీకరమైన గాలి వాన పెద్ద సౌండ్ తో ఒకేసారి రావడంతో బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో మౌలాలి దర్గా దగ్గర కరెంటు తంభం వైర్లు కింద పడిపోవడం జరిగింది, అక్కడక్కడ గ్రామంలో చెట్లు విరిగి ఇండ్ల పైన కూడా పడడం జరిగింది, ఎటువంటి ఆస్తి నష్టం కానీ జరగలేదు.



## నెంబర్ ప్లేట్లు లేని ఎనిమిది బైకులు సీజ్

– ప్రతి వెహికల్ కు నంబర్ ప్లెట్ తప్పనిసరి ఉండాలి

– ఎస్ఐ రమేష్ కుమార్



**బషీరాబాద్ మే 26 ప్రజా జ్యోతి** తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు బషీరాబాద్ పోలీసులు ముమ్మరంగా వెహికల్ చెకింగ్ చేస్తూ నెంబర్ ప్లేట్లు లేకుండా నడిపే ఎనిమిది వాహనాలను సీజ్ చేయడం జరిగింది.ప్రజలు అందరూ నెంబర్ ప్లేట్ ధరించాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. అలాగే ఏదైనా నేరం జరిగినప్పుడు నెంబర్ ప్లేట్ లేనందున వాటిని ఆ కేసులలో ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నాము. ప్రజలు ఈ కార్యక్రమానికి సమర్థిస్తూ, వారు కూడా అన్ని వాహనాలకి నెంబర్ ప్లేట్లు ఉండేలా చూసుకోగలరని బషీరాబాద్ ఎస్.ఐ రమేష్ కుమార్ సూచన చేశారు.

# పిడుగుపాటుకు ఆవు మృతి



**పరిగి, మే 26 : (ప్రజా జ్యోతి)** పిడుగుపాటుతో ఆవు మృతి చెందిన ఘటన ఆదివారం పరిగి మండల పరిధిలో జరిగింది. బాధిత రైతు రాములు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని రూప్ సింగ్ తండా గ్రామంలో తమ పొలము దగ్గర ఉన్న ఆవుపై పిడుగు పడటంతో ఆవు అక్కడి అక్కడే మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఆవు విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని కన్నీరు మునీరు అయ్యారు. సంబంధిత అధికారులు స్పందించి మృతిచెందిన ఆవు కు నష్టపరిహారం వచ్చే విధంగా చెయాలని రైతు వేడుకున్నాడు.

### దురు గాలులతో కూడిన వర్షం

## నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు చెట్లు

**ధారూర్ మే 26(ప్రజా జ్యోతి)** ఆదివారం నాడు మధ్యాహ్నం సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు.మండల పరిధిలోని నాగారం, మైలారం కుమ్మరిపల్లి, తదితర గ్రామాలలో ఎదురు గాలులు వీచడంతో పలుచోట్ల వృక్షాలు కూకటి వేర్లతో పాటు నేలమట్టం అయ్యాయి. రోడ్లు మొత్తం జలమాయం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అంతేకాకుండా పలుచోట్ల విద్యుత్ స్తంభాల సైతం పడిపోవడంతో పలు గ్రామాలకు విద్యుత్ కు అంతరాయం కలిగింది సంబంధిత అధికారులు చేపట్టారు.



# వట్టెంలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం






**వేములవాడ, మే 26, (ప్రజాజ్యోతి):** వేములవాడ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా ఉన్నత పరిషత్‌లో 2003–2004 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులను అప్యాయతను చాటుకున్నారు. చిన్ననాటి మిత్రులతో స్నేహభావాన్ని చాటుకున్నారు. పాటశాలలో చదువుకున్న జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆటలు, పాటలు, నృత్యాలతో సరదాగా కాలక్షేపం చేశారు. అనంతరం విద్య నేర్పిన గురువులను శాలువాతో సత్కరించారు. విద్యార్థులు అందరు కలసి చనిపోయిన విద్యార్థి కన్నం వనజ కూతురు పేరు మీద 44, 000 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి స్నేహ భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్ శర్మ, హెడ్ మాస్టర్ రాధ కిషన్, ఉష రాణి, పరమేశ్వర్, వెంకటస్వామి, యమ దేవయ్య, విద్యార్థులు గడ్డం సతీష్, గంగుల రాజేందర్ ప్రసాద్, ఉప్పరి కమలాకర్, కిసరి గోవర్ధన్, రాజేందర్, కాశారపు రాకేష్, మంద శ్రీనివాస్, వెంకటేష్, ముగుల అంజి, యామా సతీశ్, మేదారం శ్రీనివాస్, అవుదుర్తి సంతోష్ దుర్గం నరేష్, జి మధు, సీహెచ్ మహేశ్, కొత్త శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, రాజు, వేణు, కృష్ణవేణి, దీపిక, హరిత, స్వప్న, మాధవి, జ్యోతి, సంధ్య, మమత, గౌతమి, వనిత, స్రవంతి, రాధికలు పాల్గొన్నారు.

# నాకాలం సాగుకు సిద్ధం..!

– జిల్లాలో 2,35,866 ఎకరాల్లో పంటల సాగు
– ప్రారంభమైన రోహిణి కార్తె

**రాజన్న సిరిసిల్ల, మే 25, (ప్రజాజ్యోతి):** మరి కొద్ది రోజుల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కాబోతోంది. జిల్లాలో వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే కురిసిన వానలకు రైతులు వేసవి దుక్కులు దున్నిపొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. వానకాలం సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు. ముందు జాగ్రత్తగా వ్యవసాయ శాఖ అధికారులు కార్యచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే జిల్లాలో కురిసిన అకాల వానలతో అన్నదాతలు భూములు చదును చేయడంలో నిమగ్నం –అయ్యారు. వానాకాలం సాగు గత ఏడాది కంటే ఈసారి ఇంకా పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు విత్తనాలు, ఎరువులు ఏ మేరకు అవసరమవుతాయనేది అధికారులు కార్యాచరణ రూపొందించారు. సిరిసిల జిల్లాలో వరి కోతలు ముగిశాయి. ధాన్యం కొనుగోళ్లు ముగింపు దశకు చేరాయి. మరో పది రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు ముగుస్తాయి. జిల్లాలో వానాకాలం పంటల సాగు ప్రణాళికను వ్యవసాయశాఖ ఖరారు చేసింది. జిల్లావ్యాప్తంగా వానాకాలంలో 2,35,866 ఎకరాల్లో పంటలు సాగు అవుతాయని అంచనా వేశారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయనే అంచనాలతో రైతులు వానాకాలంలో వరి సాగుకు ప్రాధాన్యతనిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం, పంటలపై కథనం..

**1.82 లక్షల ఎకరాల్లో వరి సాగు..**

వానాకాలం సీజన్ సాగు పై వ్యవసాయ అధికారులు, పోలీసులు, డీలర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.35 లక్షల ఎకరాల్లో పంటల సాగు చేయనున్నారు. వరి 1,82,000 ఎకరాలు, 50 వేల ఎకరాల్లో –పత్తి సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఈ రెండు పంటలే అత్యధికంగా 2,32,295 –ఎకరాల్లో సాగవుతుండగా మిగతా అన్ని పంటలు కలిపి కేవలం 3,671 ఎకరాల్లో మాత్రమే సాగవుతాయని వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పుడు యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ముగింపు దశకు చేరింది. రైతులు పేడను పొలాలకు తరలించడం, సేంద్రియ ఎరువులు చల్లుకోవడం, వేసవి దుక్కులు దున్నకాలు మొదలయ్యాయి. ఈ సారి తొలకరి జల్లులు ముందుగానే పడుతాయని అంచనా వేస్తున్నారు. తొలకరి పలకరించగానే వాకాకాలం సీజన్ మొదలవుతుంది. ఈ మేరకు పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రోహిణి కార్తె ఈనెల 25న శనివారం ప్రవేశిస్తుంది. వానాకాలం సీజన్ రోహిణీ కార్తెతో మొదలవుతోంది. రుతుపవనాల చల్లని కబురు అప్పుడే దరి చేరుతోంది. జిల్లాలో సాగు విస్తీర్ణం స్థిరంగా ఉంది. రైతాంగానికి అవసరమైన –ఎరువులు, విత్తనాల అవసరాలను ముందే గుర్తించి వ్యవసాయశాఖ సిద్ధం చేస్తుంది. సకాలంలో వర్షాలు కురిస్తే జిల్లా – రైతాంగం పసిడి పంటలను పండిస్తారు. ఈ వానాకాలంలో రైతులు తమకు నచ్చిన పంటను వేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. రైతులు లక్షణంగా ఆంక్షలు లేని సేద్యానికి శ్రీకారం చుట్టనున్నారు.

**పూర్తిస్థాయిలో ప్రణాళిక సిద్ధం: భీమ్యా నాయక్, జిల్లా అదనపు కలెక్టర్**

వ్యవసాయశాఖ ముందుగానే ప్రణాళిక సిద్ధం చేస్తుంది. జిల్లావ్యాప్తంగా రైతులు వరి సాగుపైనే ఆసక్తి చూపుతున్నారు. –సమృద్ధిగా వానలు పడుతాయనే అంచనాల మధ్య భూగర్భ జలాలు అందుబాటులో ఉండడంతో వానాకాలంలో వరి సాగు –విస్తీర్ణం పెరుగుతుంది. పత్తితో పాటు ఇతర పంటల సాగు విస్తీర్ణం తగ్గుతుంది. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేశాం. వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాం.

# అట్టహాసంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వేములవాడ, మే 26, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని మహదేవ్ బాంకెట్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో శ్రీ వెంకటరమణ ఉన్నత పాఠశాలలో 1999–2000 బ్యాచ్ లో పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థినీ,విద్యార్థులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు.గడిచిన 25 ఏళ్ల కాలంలో తమ మిత్రుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఆత్మీయ సమ్మేళనం కోసం సుదూర ప్రాంతాల నుండి తమ పిల్లపాపలతో వచ్చి ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.తమను ఉన్నతమైన స్థాయిలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేసిన విద్యా నేర్పిన గురువుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ వారిని ఘనంగా శాలువాతో సన్మానించి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఒకరినొకరు పరిచయాలు చేసుకొని జీవితంలో వారు సాధించిన విజయాలు, కుటుంబ నేపథ్యంపై చర్చించుకున్నారు. గతంలో అకాల మరణం పొందిన గురువులు, విద్యార్థినీ, విద్యార్థులను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన వారందరికీ జ్ఞాపకంగా మెమోంటోలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఎంతో బాగోద్వేదానికి లోనయ్యారు. తమ చిన్ననాటి మిత్రులందరూ జీవితంలో మరింత గొప్పగా రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి నెల రోజులుగా కృషి చేసిన నిర్వాహకులు నక్క శ్యామ్ కుమార్,నేరెళ్ళ రాధిక, నేరెళ్ల దేవిక, ఏనుగంటి శివప్రసాద్,రాపర్తి సాయికృష్ణ,ఓటరికారి రజినీ, ఎం.డి షాదుల్లా, అరెల్లి నరేష్,పొలస కృష్ణ ,శివాపర్ణ, కరీంనగర్ సంతోష్,గంగాధర్,బోడిగే దీపక్,యామ బాబు లకు విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎగోళ్ళ నాగరాజు, గురువులు పారువెల్లి శ్రీనివాస్, యేల్ల పోశెట్టి,జగన్మోహన్,గోపన్నగారి శివకుమార్, సరళ మేడంలతో పాటు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి శ్రీకారం

– ట్రాన్స్ జెండర్స్ ఉపాధికి బాటలు – ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన, ప్రతిపాదనలకు శ్రీకారం
– పెట్రోల్ పంప్ ఏర్పాటుకు చర్యలు







**రాజన్న సిరిసిల్ల, మే 26, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రపథమంగా ట్రాన్స్ జెండర్ల ఆర్థిక స్వావలంబన.. స్వయం అభివృద్ధికి ప్రభుత్వం జనవరిలో ప్రతిపాదనలకు శ్రీకారం చుట్టింది. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు.. ఆత్మవిశ్వాసం తో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అయింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెట్రోల్ పంప్ త్వరలో ఏర్పాటు కానుంది. జిల్లాలోని ట్రాన్స్ జెండర్ లకు మంచి అవకాశాలు అందించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించడం జరిగింది. అనంతరం ఫీబ్రవరి మాసంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టితో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**వీ–హబ్ తో ఒప్పందం..**

ట్రాన్స్ జెండర్లకు సమాన అవకాశాల చట్టం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నది. జిల్లాలో ఇప్పటివరకు 25 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేశారు. వారి స్వయం ఉపాధి కోసం వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు వీ–హబ్ తో ఒప్పందం చేసుకోవడం జరుగుతున్నది.

**పెట్రోల్ పంప్ ఏర్పాటుకు ఎన్.ఓ.సీ..**

ట్రాన్స్ జెండర్లు సమాజంలో మంచి అవకాశాలతో జీవించేందుకు.. అలాగే పునరావాసం కోసం దీర్ఘకాలిక లక్ష్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీనికి సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్.ఓ.సీ) ఇవ్వడం జరిగింది. ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు ఇక్కడ పెట్రోల్ పంప్ ను మంజూరు చేశారు. ప్రస్తుతం జిల్లా కేంద్రం రెండో బైపాస్ లోని వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వి.వింగ్ పార్కులో వీటికి సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు మొదలుపెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కలెక్టర్ అనురాగ్ జయంతి పర్యవేక్షణలో కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఈ కార్యక్రమాలు ఉన్నాయి.

**రూ. మూడు కోట్ల వ్యయం..**

పెట్రోల్ పంపు ను దాదాపు రూ. మూడు కోట్ల వ్యయంతో నిర్మించబోతున్నారు. దీని నిర్మాణంతో ఈ పంప్ లో 15 మంది ట్రాన్స్ జెండర్ల కు ప్రత్యక్ష ఉపాధి లభించనుండగా, మరో పదిమందికి పరోక్షంగా ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల కు అదనపు కలెక్టర్ (స్తానిక సంస్థలు) పూజారి గౌతమి అవగాహన కార్యక్రమాలను ఇటీవల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. పెట్రోల్ పంప్ నిర్వహణ పై ట్రాన్స్ జెండర్ల కు త్వరలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి (నోడల్ ఆఫీసర్) లక్ష్మీరాజం ప్రణాళిక రూపొందిస్తున్నారు.

**శాశ్వత ఉపాధికి మార్గం**
**– బీ మధుషా, సిరిసిల్ల**

జిల్లా అధికారులు మాకు ఉపాధి కల్పించేందుకు పెట్రోల్ పంప్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఇటీవల సమావేశం నిర్వహించారు. మాకు శాశ్వతంగా పని దొరుకుతుంది. ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుంది. దీనిని సద్వినియోగం చేసుకుంటాం.

**ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తాం..**
**పీ సుప్రియ, సిరిసిల్ల**

ఇండియన్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యంలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేయడంతో మేము ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మంచి అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు మార్గం ఏర్పడింది. మిగితా ట్రాన్స్ జెండర్ల కు మేము మార్గదర్శకులుగా నిలుస్తాం.

**చట్టం స్ఫూర్తితో ముందుకు వెళదాం...**
**– లక్ష్మీరాజం, జిల్లా సంక్షేమ అధికారి(నోడల్ ఆఫీసర్)**

ట్రాన్స్ జెండర్ ల కోసం భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సమాన అవకాశాల చట్టం 2019 ప్రకారం జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జిల్లాలో పలు వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.. వారి జెండర్ సెన్సిటివిటీని వారు ఆశించిన విధంగా నమోదు చేయడానికి వారి లింగ మార్పిడి విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వారికి ఐడి కార్డులు ఇష్యూ చేస్తున్నాము. అలాగే వారికి శాశ్వత ఉపాధి కోసం జనవరి లో ప్రభుత్వం నుంచి వచ్చిన సూచనలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్గదర్శకత్వం లో వారిని శిక్షణకు కూడా పంపించడం జరుగుతుంది.

# నిబంధనలు విరుద్ధంగా లాడ్జిలు

– హెూటల్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల జిల్లా క్రైమ్ మే, 26 ప్రజా జ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేకమైన చర్యల నివారణకే శనివారం రాత్రి వేములవాడ పట్టణంలో లాడ్జిలు, హెూటల్స్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా లాడ్జీలు, హెూటల్స్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్గా మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న హెూటల్స్, లాడ్జి లలో అసాంఘిక కార్యాలపాలకు ,చట్టవ్యతిరేకమైన చర్యలకు తావులేకుండా శనివారం రోజున రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డు లు, ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని అన్నారు. లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## తంగాలపల్లి మండల కేంద్రలో
# వ్యభిచారం నడిపిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**సిరిసిల్ల జిల్లా క్రైమ్ మే, 26 ప్రజా జ్యోతి** తంగళ్లపల్లి మండల కేంద్రంలో చందా అరుణ (29) అనే మహిళ చందా నందిత (22) అనే యువతితో తన ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నది అనే సమాచారాం మేరకు ఎస్.ఐ తంగళ్లపల్లి తన సిబ్బందితో తనిఖీలు చేయగా రాహుల్ యాదవ్ అనే వ్యక్తి పట్టుపడగా అదుపులోకి తీసుకొని వీరిపై ఆదివారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వ్యభిచారం నిర్వహిస్తే కఠిన చర్యలు, కేసులు పెడతామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని అలాంటి వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కార్మిక హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

– సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్




**గోదావరిఖని, మే 26 (ప్రజా జ్యోతి)** కార్మిక హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని శ్రామిక భవన్ లో సిఐటీయు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జిల్లాస్థాయి నాయకత్వ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. భూపాల్ ముఖ్య అతిథిగా హాజరై నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు, లేబర్ కోడ్ లు అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో కలకత్తాలో జరిగిన మహాసభలో సిఐటీయు ఆవిర్భవించిందని, సిఐటీయు ఆవిర్భవించి 54 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సిఐటీయు అనుబంధ కార్మిక సంఘాలు ఆవిర్భావ దినోత్సవాన్ని సెమినార్లు సదస్సుల ద్వారా ఘనంగా నిర్వహించాలన్నారు. ఐక్యత–పోరాటం అనే నినాదంతో కార్మిక హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 18వ పార్లమెంటు ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయని, అనంతరం ఏ ప్రభుత్వము ఏర్పడిన భారత కార్మిక వర్గ హక్కులపై బి.ఎం.ఎస్ మినహా కలిసివచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని సమరశీల పోరాటాలకు సిద్ధమని తెలిసి చెప్పారు. తెలంగాణలో డిసెంబర్ లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 74 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాలను పెంచకుండా కేవలం బేసిక్ లో కరువు భత్యం (డి.ఎ)ను కలిపి నూతన జీవోలు విడుదల చేయడం దురదృష్టకరమన్నారు. సిఐటీయు కనీస వేతనం రూ.26వేలు ఉండాలని డిమాండ్ చేస్తున్నప్పటికి,ఈ హక్కును సాధించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా కూడా పోరాటం చేయనున్నట్లు చెప్పారు. కేంద్రంలో ఏర్పడబోయే ప్రభుత్వమైనా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వమైనా కార్మిక సంఘాల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి కార్మికుల డిమాండ్లను చర్చించి పరిష్కరించాలని కోరారు. మొదటి రోజు శిక్షణ తరగతిలో సామాజిక పరిణామం అనే అంశాన్ని సిఐటీయు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, శ్రమ–దోపిడి అంశం పై జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. బిక్షపతి , రెండవ రోజు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు– లేబర్ కోడ్లు అనే అంశం పై రాష్ట్ర ఉపాధ్యక్షులు కే .భూపాల్, సిఐటీయు విశిష్టత–కార్మిక సంఘాల నిర్మాణం అంశం పై సిఐటీయు జిల్లా కార్యదర్శి ఏ. ముత్యం రావు వివరించారు. ఈ శిక్షణా తరగతులకు ఎన్ బిక్షపతి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతులలో పెద్దపల్లి జిల్లాలోని సిఐటీయు అనుబంధం కార్మిక సంఘాలు–సింగరేణిలోని పర్మనెంట్, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు, ఎన్టిపిసి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు, మున్సిపల్, గ్రామపంచాయతీ నాయకులు, రైల్వే కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు సుమారు 60 మంది తో పాటు నాయకులు జి.జ్యోతి, ఏం రామాచారి, మెండే శ్రీనివాస్, గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, ఎస్ వెంకటస్వామి వి. నాగమణి, ఉల్లి మొగిలి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన
# సోషల్ మీడియా కన్వీనర్ గడ్డం మధుకర్



**వేములవాడ, మే 26, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) ఆదివారం కలిశారు. 10 రోజుల సుధీర్ఘ పర్యటన అనంతరం దుబాయ్ నుండి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన స్వంత నియోజక వార్గానికి చేరుకున్నారు. శనివారం ఉదయం హైదరాబాదుకు చేరిన ఆయన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి సాయంత్రం వేములవాడకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు) విదేశీ పర్యటన అనంతరం మొదటిసారిగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్



**మేడిపెల్లి,మే 26(ప్రజాజ్యోతి):** మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో ఉమ్మడి మేడిపల్లి మండల ఆది శ్రీనన్న క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువకులు, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ 108 అంబులెన్స్ పైలెట్ల దినోత్సవం




**సిరిసిల్ల, మే 26, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నాడు 108 అంబులెన్స్ పైలెట్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మరియు జిల్లాలోని అంబులెన్స్ పైలెట్లు కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రమాదానికి గురైన క్షతగాత్రులను, ఇతర కారణాల చేత అస్వస్థకు గురైన రోగుల సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన గోల్డెన్ అవర్ లో ఆసుపత్రికి తరలించడం లో పైలెట్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పైలెట్ సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. కార్యక్రమంలో 108 పైలెట్లు పెద్ది శ్రీనివాస్, బరిగే లక్ష్మణ్, నరేష్, చాణక్య, అనీల్, విక్రమ్, టెక్నీషియన్లు జలగం సత్యసాగర్, బుర్ర స్వాతి, ప్రశాంత్, ప్రవీణ్, 102 కెప్టెన్లు రాజశేఖర్, మన్సూర్, మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ కొట్టించుకునేటప్పుడు జీరో ను కచ్చితంగా గమనించాలి

కొత్తగూడెం, మే 26, ప్రజాజ్యోతి

వినియోగదారులు పెట్రోల్, డీజిల్ పోయించుకునేటపుడు తప్పనిసరిగా మీటర్ రీడింగ్ జీరో ఉన్నదా లేదా పరిశీలించాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ





అధికారి కె. మనోహర్ తెలిపారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ లో గల శ్రీనివాస్ ఫిల్లింగ్ స్టేషన్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు పెట్రోల్ లేదా డీజిల్ పోయించుకునేటప్పుడు మీటర్ జీరో ఉన్నదా లేదా అన్నది సమగ్రంగా పరిశీలన చేయాలని తెలిపారు. ఆదివారం ఒక వాహనదారుడికి రీడింగ్ జీరో చేయకుండా పెట్రోల్ పోసినందున తక్కువ వచ్చినట్లు ఫిర్యాదు వచ్చిందని, తనిఖీ చేసి పరిశీలించామని ఆయన పేర్కొన్నారు. తన పరిశీలనలో పెట్రోల్, డీజిల్ సక్రమంగానే జరుగుతున్నట్లు తేలిందని అన్నారు. కేవలం పెట్రోల్ పోసేటప్పుడు మీటర్ జీరో చేయకపోవడం వల్ల వినియోగదారునికి తక్కువ పెట్రోల్ వచ్చిందని, అందువల్ల కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## పోలీస్ కేంద్రాలను సందర్శించిన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహామాన్

జూలూరుపాడు , మే 26 , ప్రజాజ్యోతి

జూలూరుపాడు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పోలింగ్ కేంద్రాలను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహామాన్ ఆదివారం




సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరులు ఓటర్లు ఎన్నికల నిబంధనలు పాటించాలని, ఓటరు గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని , క్యూలైన్లో నిల్చోని ఓటు వేయాలని ఎన్నికల సిబ్బందికి ప్రతివారు సహకరించాలని, ఎవరు తగాదాలు పెట్టుకోవద్దని , ప్రచారం నిర్వహించవద్దని, సెల్ ఫోన్స్ ఎలక్ట్రికల్ పరికరాలు పోలింగ్ బూత్ లోకి అనుమతి లేదని అన్నారు, 144 సెక్షన్ అమల్లో ఉన్నది కావున 5 గురు మించి గుంపులుగా చేరవద్దని పోలింగ్ బూతు వద్ద వంద మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎస్ఐ ఇరుగు జీవన్ రాజు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బానోత్ మదన్ లాల్

కారేపల్లి, మే26,ప్రజాజ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ఇటీవల అనారోగ్యాలతో మరణించిన పలు కుటుంబ సభ్యులను ఆదివారం వైరా



నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాణోత్ మాదనలాల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆదర్ల పేరయ్య దిశ దినకరములో హాజరై నివాళులర్పించారు. హమాలి సంఘ నాయకుడు పెద్దమ్మ బాబు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. చీమల వారి సత్యం భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు, వారి చిత్రం పటానికి నమస్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్, హనమకొండ రమేష్, జడల వెంకటేశ్వర్లు, ఎస్.కె గౌసిద్దీన్, డొంకెన రవీందర్, వడ్డే వెంకన్న, అడప పుల్లారావు, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కల్లూరు మే 26 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని బత్తులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలుసుకొని అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందం గా గడిపారు. అప్పటి గురువులను పిలుచుకొని వారిని శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందించారు. వారి సూచనలు సలహాలు తీసుకొని వారి దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు కావేటి కృష్ణయ్య, సాంబశివరావు, మధు, గౌష్ పాషా, కార్యక్రమం విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులు వేల్పుల తేజస్వి, శీలం అరుణ, మంచాల శివకృష్ణ, వేల్పుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 26, ప్రజాజ్యోతి

వరంగల్ - ఖమ్మం - నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు సంబంధించి కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం ( డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదివారం పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను మరియు పంపిణీ కేంద్రంలో ఏర్పాటులను పరిశీలించిన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కాగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా లేదా అన్నది సరిచూసుకోవాలని తెలిపారు. పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది, పరికరాలు పోలింగ్ కేంద్రాల వద్దకు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను, వాటికి అమర్చిన ట్రాకింగ్ పరికరాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాల వద్దకు



సిబ్బందిని చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వర్ష సూచనలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించాడు. బ్యాలెట్ పెట్టెలా రవాణాకు పటిష్టమైన భద్రత కల్పించాలని తెలిపారు. రేపు పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్ కూడా ఇక్కడే ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 252 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, సోమవారం జరిగే శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ లో 100% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం తాసిల్దార్, పుల్లయ్య, డిప్యూటీ తహసిల్దార్, అంజద్ పాషా, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, రంగా ప్రసాద్, ఎన్ ఐ సి, సుశీల్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

2 కోట్ల 58 లక్షల విలువ చేసే 1035 కేజీల గంజాయిని స్వాధీనం..

జిల్లా వ్యాప్తంగా నిషేధిత గంజాయి పై విస్తృత తనిఖీలు

గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 26, ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పోలీసులు నిషేధిత గంజాయి పై విస్తృత తనిఖీలు చేపట్టారు.



గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనను వెల్లడించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన (టీఎస్ ఎన్ఏబీ తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో) వారితో సమన్వయం పాటిస్తూ, సమాచారాన్ని సేకరిస్తూ నిషేధిత గంజాయి రవాణాను అడ్డుకోవడం జరుగుతుందని తెలియజేసారు. ఇందులో భాగంగా 25వ తేదీన జిల్లాలోని మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి



రవాణా చేస్తున్న వారిని పట్టుకుని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనవరం రోడ్డులో ఆర్టిఏ ఆఫీస్ ఎదురుగా భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా రెండు వాహనాలలో తరలిస్తున్న 427 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

దీని విలువ సుమారుగా రూ. 1,06,58,000/- ఉంటుంది. ఇట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మోతుగూడెం, సుకుమామిడి నుండి 07గురు వ్యక్తులు రెండు వాహనాల్లో ప్లైఉడ్ షీట్స్ మాటున హైదరాబాద్ మూసాపేటకు తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగారెడ్డిగూడెం రోడ్డులోని సాయిబాబా




టెంపుల్ వద్ద ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక బొలెరో వ్యాన్ లో నలుగురు వ్యక్తులు పనసకాయల లోడులా భావించే విధంగా వెనుక భాగంలో 359 కేజీల గంజాయిని దాచిపెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దారకొండ, అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి హైదరాబాద్ నకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారుగా రూ. 89,83,000/- ఉంటుంది. అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వద్ద ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు నుండి ప్రత్యేకంగా ఒక ప్రైవేట్ బస్సులో వెనుక లగేజీ క్యాబిన్ లోపల భాగంలో కట్ చేసి, బస్సు లోపల సీట్ల క్రింద భాగాన్ని అరల వలె కట్ చేసి 249 కేజీల గంజాయిని అమర్చి హైదరాబాద్ నకు తరలిస్తుండగా అశ్వాపురం పోలీసులు పట్టుకోవడం జరిగింది.

దీని విలువ సుమారుగా రూ. 62,07,500/-ఉంటుంది. ఇట్టి మూడు ఘటనలలో సుమారుగా రూ. 2,58,48,500/-(రెండు కోట్ల యాభై ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల ఐదు వందలు) విలువ గల 1035 కేజీల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని రవాణాకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగింది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

తిరుమలాయపాలెం, మే 26, ప్రజా జ్యోతి :

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 388 , 389 రెండు పోలింగ్ బూత్ ల లో 2468 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు వీరిలో పురుషులు 1578 స్త్రీలు 888 మంది ఇతరులు ఒకరు ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి అన్ని రకాల పోలింగ్ సామాగ్రి తొ పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో కి వచ్చిన ప్రభుత్వ ఎన్నికల సిబ్బందికి అన్ని రకాల వసతులతో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓటర్లు క్యూ పద్ధతి లో వెళ్లేందుకు, మంచినీరు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు క్షేత్రస్థాయిలో వసతులు, పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ కోసం సరైన విద్యుత్తు సౌకర్యం, వసతులు ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి, తాసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో శేషాద్రి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత, రిటర్నింగ్ అధికారి, ఎఈ ఆర్ ఓ లు ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు. సోమవారం ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్లను నియమించుకుని మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఉ






దయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత అన్ని బ్యాలెట్ బాక్సులు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గౌడన్స్‌కు చేరుకోనున్నాయి. జూన్ 5న ఓట్లను లెక్కిస్తారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేందర్ గౌడ్

నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు.. సర్వ సిద్ధం చేసిన రిటర్నింగ్ అధికారి

నియోజకవర్గంలో 17345 ఓటర్లు

ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు

సత్తుపల్లి మే 26(ప్రజా జ్యోతి) ఆర్. సి.

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సర్వ సిద్ధం చేసిన ఎన్నికల అధికారి రాజేందర్ గౌడ్. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరగనుండగా ఏర్పాట్లను పూర్తి చేశారు నియోజకవర్గంలోని సత్తుపల్లి కల్లూరు పెనుబల్లి తల్లాడ వేంసూర్ ఏన్కూరు మండలాల్లో 22 పోలింగ్ బూత్ లలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గం మొత్తం 17345 పట్టభద్రులు ఉండగా దీనిలో పురుషులు 10,888 కాగా 6457 మహిళలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా రిమోట్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశారు. ముగ్గురు తాసిల్దార్ ల పర్యవేక్షణలో సెక్టోరియల్ ఆఫీసర్లుగా ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్ లో పిఒ ఓపిఒ తో కలిపి ఐదుగురు సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నామని రిటర్నింగ్ అధికారి తెలిపారు. సత్తుపల్లి లో జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా బాలికల పాఠశాల, వేంసూర్ లో




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తల్లాడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్లూరు లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏన్కూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసి ఎన్నికల సజావుగా జరిపేందుకు పూర్తి ఏర్పాటు సిద్ధం చేశామన్నారు.

## నకిలీ విత్తనాలు కొని మోసపోకండి ఏ ఈ ఓ సాయి వాసంతి

నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన

సత్తుపల్లి మే 26 (ప్రజా జ్యోతి) ఆర్. సి.

రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి తీరా పంట చేతికి రాకపోతే ఎంత బాధ ఉంటుందో... రైతు ముందుగానే జాగ్రత్తతో వ్యవసాయం చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని ఏఈఓ సాయి వాసంతి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సదాశివుని పేట లో ఆమె రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామంలో నకిలీ విత్తనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేటప్పుడు లూజుగా ఉన్న సంచుల్లో విత్తనాలు కొనవద్దని, విత్తనాలు కొన్న తర్వాత రసీదు తీసుకోవాలని, విత్తన కాళీ ప్యాకెట్లను బిల్లులను పంట పూర్తయినంతవరకు




జాగ్రత్తగా ఉంచుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని దీని ద్వారా పంట నష్టం జరిగితే కంప్లైంట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. కచ్చితంగా వ్యవసాయ శాఖ అధికారుల సలహాతో మంచి పంటలు వేసి అధిక లాభాలు అర్జించవచ్చన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు వినుకొండ కృష్ణ ఆళ్ల నాగయ్య జక్కం వెంకన్న వినుకొండ మారేషు ఆళ్ల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టబద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

కల్లూర ఆర్డిఓ ఎల్ రాజేందర్ గౌడ్

కల్లూరు మే 26(ప్రజా జ్యోతి)



సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కల్లూరు ఆర్డిఓ రాజేందర్ గౌడ్ కోరారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతితో మాట్లాడుతూ కల్లూరు డివిజన్ పరిధిలో గల ఆరు మండలాల పరిధిలో 17,345 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని అన్నారు. డివిజన్ పరిధిలో మొత్తం 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్లూరు మండలంలో 3720 మంది పట్టభద్రులు ఉన్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కల్లూరు మండల పట్టభద్రులకు తెలియజేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. 100% పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని విధాలుగా వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ ఐడి ,లేదా ఆధార్ కార్డు ,బ్యాంకు పాస్ బుక్ వంటి ధ్రువీకరణ పత్రాన్ని వెంట తీసుకొని రావాలని తెలియజేశారు.

# నాపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోను

**మొదటిపేజీ తరువాయి..**

తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు మేలు జరిగేలా చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తాలు, తరుగు విషయంలో అవకతవకలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. అయితే, సన్నబియ్యం కొనడంలేదని ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయన్నారు. రూ. 42కు సన్నబియ్యం ఇస్తే ప్రభుత్వం ఎంతైనా కొనుగోలు చేస్తదని మంత్రి తెలిపారు. అదేవిధంగా సన్నిబియ్యంపై ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని, దీనిపై టెండర్ పెట్టి రద్దు చేశామని ఆయన చెప్పారు. ప్రతిపక్ష నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 1.30 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనపై బాధ్యతారహితమైన ఆరోపణలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. అయితే, గత ప్రభుత్వంలో క్వింటా ధాన్యాన్ని రూ. 1700 తీసుకునేదని.. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక క్వింటా ధాన్యంకు రూ. 2007 చెల్లిస్తుందన్నారు. దీంతో రైతులకు రూ. 1,100 కోట్ల వరకు అదనపు ఆదాయం వచ్చిందని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజులు పరిపాలన యంత్రాంగం ని గాడిలో పెట్టామని, వంద రోజులు కాకముందే ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. బీఆర్ఎస్, బీజేపీ వాళ్ళ ని మేము మీ అనుభవాలు చెప్పండి అని కోరినమని, పరిపాలన లో మీరు చేసిన పొరపాట్లు మేము చేయొద్దు అని సలహా అడిగామన్నారు. మేడిగడ్డ పోయినప్పుడు కూడా సీఎం.. అందరిని రమ్మన్నారని,




చూసి సలహాలు ఇవ్వండి అని అడిగామన్నారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టి ఏదంటే అది మాట్లాడారని, కేసీఆర్.. కేటీఆర్..హరీష్ లు..సమాధానం చెప్పండని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 2018 లో అధికారం ఇస్తే.. 40 రోజుల తర్వాత %ఎశ్రీఖ% ప్రమాణ స్వీకారం చేశారని, కానీ మేము 40 రోజుల్లో మేము హామీల అమలు మొదలుపెట్టినమన్నారు శ్రీధర్‌బాబు. అంతేకాకుండా..'%వీస్త్రఎ% ఆసుపత్రిలో మీ హయం లో పేషేంట్ కాలు ఎలుకలు కొరికాయి. హరీష్ రావు.. దీనికి సమాధానం చెప్పు. అప్పటి నుండి ఇప్పటి వరకు మాట మాట్లాడలేదు. . మీరు పెట్టిన యంత్రంగమే కదా. మేము కొత్త యంత్రంగా పెట్టామా..? ఓర్వ లేక ఉత్తమ్ పై ఆరోపణలు చేస్తున్నారు. శాఖని గాడిలో పెడుతున్నారు అని జీర్ణించుకోలేక పోతున్నారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయ్యింది. ఇంకా ఎన్నికపై కోడ్ నడుస్తుంది. కంపెనీలు పోతున్నాయి అంటున్నాడు కేటీఆర్. ఎక్కడికి పోయాయి. ఎం కంపెనీలు పోయాయి చెప్పు. ఉన్న కంపెనీలు అన్నీ ఇక్కడే ఉన్నాయి. నీ హయాంలో 20 వేళా కోట్ల పెట్టుబడులు వస్తే.. మా హయాంలో 40 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ఇంకో 9 వేళా కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయి. కార్నింగ్ సంస్థ %ఎశీబ% నే కుదుర్చుకోలేదు. ఆ సంస్థ పోయింది అని కేటీఆర్ ప్రచారం చేస్తున్నారు. ఆ కంపెనీ పోతే దాని అయ్య లాంటి సంస్థలను తేస్తాం. కాంగ్రెస్ ని ఓడించడానికి బీజేపీ.. బీఆర్ఎస్ ఎన్నికల రెండు రోజుల ముందు ఒక్కటి అయ్యారు.' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## తీవ్ర తుఫానుగా మారిన 'రెమల్'..

**మొదటిపేజీ తరువాయి..**

బంగ్లాదేశ్ తీరాలను దాటుతుందని అంచనా వేస్తున్నట్లు %×వీణ% తెలిపింది. ఈ సమయంలో గంటకు 110 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, వాటి వేగం గంటకు 135 కిలోమీటర్ల వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. తుఫాను సాయంత్రానికి తీరానికి చేరుకోవచ్చని.. ఈ క్రమంలో, పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశాలోని కోస్తా జిల్లాల్లో ఆదివారం అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు కూడా మే 27-28 తేదీలలో చాలా భారీ వర్షపాతం



నమోదైంది.తుఫాను పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీర ప్రాంతాలకు చేరుకున్నప్పుడు, 1.5 మీటర్ల ఎత్తులో తుఫాను అలల కారణంగా లోతట్టు ప్రాంతాలలో వరదలు వచ్చే అవకాశం ఉంది. మత్స్యకారులు సోమవారం ఉదయం వరకు ఉత్తర బంగాళాఖాతంలో సముద్రంలోకి వెళ్లవద్దని వాతావరణ కేంద్రం సూచించింది. అంతేకాకుండా.. పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ మరియు ఉత్తర 24 పరగణాల తీరప్రాంత జిల్లాలలో మే 26-27 వరకు 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. ఇక్కడ కొన్ని ప్రాంతాలలో చాలా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో పాటు గంటకు 80 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్న కోల్‌కతా, హౌరా, నదియా, తూర్పు మేదినీపూర్ జిల్లాల్లో మే 26-27 వరకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. గంటకు 100 కి.మీ వేగంతో గాలులు వీచనున్నాయి. తుఫాను హెచ్చరిక కారణంగా.. దక్షిణ 24 పరగణాలకు చెందిన సీల్దా మరియు నమ్‌ఖానా, ఉత్తర 24 పరగణాలకు చెందిన కక్‌ద్వీప్, సీల్దా-హస్నాబాద్ మధ్య అనేక లోకల్ సబర్బన్ రైలు సేవలు ఆదివారం అర్ధరాత్రి, సోమవారం ఉదయం మధ్య రద్దు చేశారు. తుఫాను రమల్ గురించి తూర్పు రైల్వే %జూ=వా% కౌశిక్ మిత్రా మాట్లాడుతూ, "మేము తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాము. వాతావరణ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాము. తక్షణ ప్రతిస్పందనను అందించడానికి మేము వివిధ ప్రదేశాలలో అధికారులు, సిబ్బంది కోసం శిబిరాలు ఏర్పాటు చేసాము. పంపింగ్ స్టేషన్లు పనిచేస్తున్నాయి, అదనపు వాహనాలు సిద్ధంగా ఉన్నాయి. ముందుజాగ్రత్తగా హోర్డింగ్‌లు తొలగించబడ్డాయి, కొన్ని రైళ్లు రద్దు" చేశామని తెలిపారు.రెమాల్ తుపాను ప్రభావం దృష్ట్యా ఆదివారం మధ్యాహ్నం నుంచి 21 గంటల పాటు విమాన సర్వీసులను నిలిపివేయాలని కోల్‌కతా విమానాశ్రయ అధికారులు నిర్ణయించారు. ఫ్లైట్ సస్పెన్షన్ వ్యవధిలో అంతర్జాతీయ, దేశీయంగా మొత్తం 394 విమానాలు వచ్చే, బయలుదేరే విమానాలు, విమానాల సస్పెన్షన్ వ్యవధిలో విమానాశ్రయం నుంచి బయటికి వెళ్లవని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ూూూ×%) ప్రతినిధి తెలిపారు. మే 26-27 తేదీల్లో ఉత్తర ఒడిశాలోని బాలాసోర్, భద్రక్ మరియు కేంద్రపారా తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. మయూర్‌భంజ్‌లో కూడా మే 27న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ, ఉత్తర 24 పరగణా జిల్లాలలో వరదలు, బలహీనమైన నిర్మాణాలు, విద్యుత్, కమ్యూనికేషన్ లైన్లు, చదును చేయని రోడ్లు, పంటలు, తోటలకు భారీ నష్టం వాటిల్లుతుందని %×వీణ% హెచ్చరించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు ఇళ్లలోనే ఉండాలని వాతావరణ అధికారులు సూచించారు.

# మావోయిస్టుల ఆటవిక చర్యల వల్ల తీవ్రంగా నష్టపోతున్న ప్రజలు

## బూబీట్రాప్స్ వలన మూగ జీవాలు మరణిస్తున్నాయి

## ఆదివాసి ప్రజల ఆస్తులకు ప్రాణాలకు తీవ్ర నష్టం జరుగుతుంది

## మావోయిస్టు లొంగిపోయి సాధారణ జీవితం గడపాలి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాచలం, మే 26, ప్రజాజ్యోతి
తెలంగాణ - ఛత్తీస్గఢ్ సరిహద్దు గ్రామమైన




భీమారం సమీప అటవీ ప్రాంతంలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా అమర్చిన బూబిట్రాప్స్ వలన ఇద్దరు అదివాసి మహిళల రెండు కాళ్ళకు తీవ్ర గాయ్యాలయ్యాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారు చివరకు బ్రతికి బయటపడినారు. నిషేధ సిపిఐ మావోయిస్టు పార్టీ మిలీషియా చేస్తున్న ఆటవిక చర్యల వలన అమాయకపు ఆదివాసి ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల కాలంలో పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నిషేధిత మావోయిస్టులు అమర్చిన బూబీ ట్రాప్స్ వలన సామాన్య ఆదివాసీ ప్రజలకు చెందిన మూడు ఆవులు, రెండు కుక్కలు మరణించడం జరిగిందన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టులు దురాలోచనలతో ఏర్పాటు చేస్తున్న బూబీట్రాప్స్, ఐఈడీ ల వలన ఆయా అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలు భయబ్రాంతులకు గురౌతున్నారు.

అదేవిధంగా పూసగుప్ప, ఉంజుపల్లి గ్రామాల మధ్య శనివారం (25.05.2024) నాడు రహదారికి అడ్డంగా చెట్లను నరికి పడేసి ఆదివాసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించారు. ఒకవైపు ప్రభుత్వాలు ఆదివాసి ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ వారిని అభివృద్ధి చేస్తుంటే, మరో వైపు మావోయిస్టులు మిలీషియా చేత దుశ్చర్యలకు పాల్పడుతూ ఆదీవాసీ ప్రజలను ఆటవిక జీవితానికే పరిమితం చేస్తున్నారు.



ఇలాంటి చర్యలకు వలన మావోయిస్టుల ఆలోచనా సరళి పురోగమిస్తుందా?.. తిరోగామిస్తున్నదా?.. ఆలోచించుకోవాల్సిన అవసరం మావోయిస్టులకు ఎంతైనా ఉంది. మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా వలన ఆదీవాసి ప్రజలకు నష్టమే తప్ప ఎలాంటి లాభం లేదని ప్రజలు గ్రహించాలి. నిషేధిత మావోయిస్టు పార్టీ మిలీషియా వలన సామాన్య ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులకు మావోయిస్టు పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా తమ ప్రాంత అభివృద్ధి కోసం, తమ భవిష్యత్ కోసం ఇలాంటి పద్ధతులను మానుకొని మావోయిస్టు పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయి సాధారణ జీవితం గడపాలని కోరారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై ఈ సంవత్సరం జనవరి నెల నుండి ఇప్పటివరకు 15 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగింది.



ఇందులో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు డిప్యూటీ కమాండర్లు, ముగ్గురు ఏరియా కమిటీ సభ్యులు, 5గురు దళసభ్యులు, 5గురు మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగింది. వారికి ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# కరెంటు కోతలతో కోళ్ల ఫారం పై కాటు

## 7 లక్షల మేర రైతులకు భారీ నష్టం

కల్లూరు మే 26 (ప్రజా జ్యోతి):
40 రోజుల నుండి పెంచుతున్న కోళ్లు కరెంటు లేక ఉక్కాపోత, త్రాగునీరు లేక ఒకేసారి చనిపోవడంతో ఆ రైతు లబోదిబో మంటూ బోరున వినిపించిన సంఘటన కల్లూరు మండల పరిధిలోని నారాయణపురం,కొర్లగూడెం గ్రామాలకు చెందిన కోళ్ల ఫారం రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నారాయణపురం,కొర్లగూడెం గ్రామపంచాయతీలలో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ శాఖ ముందస్తుగానే సమాచారం అందించి మరమ్మత్తులు చేపట్టారు.అది కాస్త శృతిమించి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్న విద్యుత్ కోత సాయంత్రం మూడు గంటల 40 నిమిషాల వరకు విద్యుత్కోత ఉండటంతో నారాయణపురం కోళ్ల ఫారం కు చెందిన కర్నాటిహరి ప్రసాద్ రెడ్డి కి చెందిన సుమారు 953 కోళ్లు దశలవారీగా చనిపోవడం,అదేవిధంగా కొర్లగూడెం కోళ్ల ఫారం చెందిన



గొల్లమందల రామకృష్ణ కోళ్ల ఫామ్ లో 1403 కోళ్లు చనిపోవడంతో తమ ఆవేదన,బాధను ఎవరు ఓదార్చలేక పోయారు. కంటనీరు కారుస్తూ చేతికి అంది వచ్చిన కోళ్లు ఒకే సారి చనిపోవడంతో లబోదిబోమంటూ రైతులు వాపోయారు. వారు చెప్పిన సమాచారం మేరకు విద్యుత్ కోత విధించకుండా, ట్రాన్స్ఫారం మారుస్తూ గంటల తరబడి కోత విధించకుండా ఉండి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదని,ఈ సంఘటన చాలా బాధాకరం అంటూ గ్రామస్తులు అంటున్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు పనులు చేసి రెండు గంటలకు కరెంటు ఇచ్చిన ఇంత భారీ నష్టం వాటిల్లేదు కాదు అంటూ పలువురు అనుకుంటున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు చక్కని ప్రణాళికతో ఎటువంటి నష్టాలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతోని ఇటు ప్రజలకు పరిశ్రమలకు రైతులకు అందుబాటులో ఉండే విధంగా స్థానికంగా ఉంటూ విధులు నిర్వహిస్తూ ఉంటే అందరికీ బాగుంటుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఐపీఎల్ టైటిల్ కోల్‌కతాదే..

**మొదటిపేజీ తరువాయి..**

హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్, షాబాజ్ ఒక్కో వికెట్ తీశారు. అంతక ముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ పూర్తిగా తేలిపోయింది. టాప్ ఆర్డర్ కుప్పకూలిపోయింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (2), హెడ్ (0), తొలి డౌన్‌లో వచ్చిన రాహుల్ త్రిపాఠి (9) పూర్తిగా విఫలమయ్యారు. రెండో డౌన్‌లో వచ్చిన మార్‌క్రమ్ (20), నితీశ్ రెడ్డి (13)తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించే



ప్రయత్నం చేశాడు. అయితే హర్షిత్ రాణా వికెట్ హైదరాబాద్ టీమ్ ఆశలపై నీళ్లు చల్లాడు. జట్టు స్కోరు 47 పరుగుల వద్ద గుర్బాజ్‌కు క్యాచ్ ఇచ్చి నితీశ్‌రెడ్డి వెనుదిరిగాడు. అక్కడికి స్వల్ప వ్యవధిలోనే మార్‌క్రమ్ కూడా రసెల్ బౌలింగ్‌లో స్టార్క్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన వారిలో కెప్టెన్ కమిన్స్ (24) మినహా మిగతావారంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. కోల్‌కతా బౌలర్లలో రసెల్ 3 వికెట్లు పడగొట్టగా.. మిచెల్ స్టార్క్, హర్షిత్ రాణా చెరో 2 వికెట్లు, వరుణ్ చక్రవర్తి, నరైన్, వైభవ్ అరోరా తలో వికెట్ తీశారు. ఈ విజయంతో మూడోసారి కేకేఆర్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఇంతక ముందు 2012, 2014లోనూ కేకేఆర్ ఐపీఎల్ విజేతగా నిలిచింది.

# దేశ రాజధానిలో ఘోరం..

**మొదటిపేజీ తరువాయి..**

శిశువులను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. హుటాహుటిన స్పాట్‌కి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. 12 మంది నవజాత శిశువుల్ని రక్షించారు. వారికి ప్రస్తుతం చికిత్స కొనసాగుతోందని అధికార వర్గాలు తెలిపాయి. కాగా.. చిన్నారుల మృతి తల్లిదండ్రులు కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.. హాస్పిటల్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం రాత్రి 11:30 గంటలకు అగ్నిప్రమాదం గురించి తమకు సమాచారం అందిందని, వెంటనే తొమ్మిది ఫైర్ టెండర్లను సంఘటనా స్థలానికి పంపామని ఢిల్లీ ఫైర్ సర్వీస్ తెలిపింది. ఇంతలో, %ణఖీూ% చీఫ్ అతుల్ గార్గ్ మాట్లాడుతూ.. రెస్క్యూ ఆపరేషన్ పూర్తయిందని.. అయితే అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. 12 మంది నవజాత శిశువులను రక్షించి వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారి తెలిపారు. వీరిలో 6 మంది మృతి చెందగా, ఒకరు వెంటిలేటర్‌పై, ఐదుగురు చిన్నారులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు.బేబీ కేర్ సెంటర్ వివేక్ విహార్‌లోని %దీ% బ్లాక్‌లో బేబీ కేర్ సెంటర్ అని అతుల్ గార్గ్ చెప్పారు. నవజాత శిశువులను రక్షించి అంబులెన్స్‌లో చికిత్స కోసం తూర్పు ఢిల్లీ అడ్వాన్స్‌డ్ ఎన్ఐసియు ఆసుపత్రికి తరలించారు. అదే సమయంలో ప్రమాదం జరగడంతో చిన్నారుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదంపై ఆస్పత్రి యాజమాన్యం ఇంకా స్పందించలేదు..ఓ అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. 11.32 గంటలకు ఆస్పత్రిలో మంటలు చెలరేగాయి. ఆసుపత్రి నడుస్తున్న భవనం, సమీపంలోని నివాస భవనాలు కూడా మంటల్లో చిక్కుకున్నాయని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. అగ్నిమాపక దళం బృందం మంటలను ఆర్పింది. ఓ పోలీసు అధికారి ఆస్పత్రి సిబ్బంది నుంచి ప్రమాదంపై సమాచారం సేకరిస్తున్నారు. ఆసుపత్రిలో అగ్నిమాపక వ్యవస్థ ఉందా లేదా అని కూడా ఆరా తీస్తున్నారు.

# వైభవంగా మున్నూరు కాపుల బోనాలు

## బోనాలలో వివిద రూపాలతో వేశాదరణలు

## పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ శేరి

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి :
అదిశక్తి గ్రామ దేవత మాత నల్ల పోచమ్మ దయ ఉంటే మెదక్ పట్టణం అభివృద్ధి లో దూసుకుపోతుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు.ఆదివారం మెదక్ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ మాతా నల్లపోచమ్మ తల్లి 18వ వార్షికోత్సవాలలో భాగంగా అమ్మవారి ప్రత్యేక పూజల తో పాటు ఓడిబియ్యం సమర్పించారు. తెలంగాణ సంస్కృతులతో అలరారుతూ నిర్వహించిన బోనాల సంబరం అంబరాన్నంటాయి. దాంతో మెదక్ లో కొత్త శోభ సంతరించుకుంది. డప్పుల దరువు.. పోతురాజుల విన్యాసాలు..శివసత్తుల పూనకాల నడుమ బోనాల ఊరేగింపు ముందుకు సాగింది.



పుల్ బ్యాండ్ మేళాలు .. డీజే సౌండ్తో రాందాస్ చౌరస్తా దద్దరిల్లింది. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై బోనం ఎత్తుకొన్నారు. యువతతో కలిసి డ్యాన్స్ చేశారు.అలాగే ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, కోశాధికారి విష్ణు జగతి, మహాసభ అధ్యక్షుడు వేంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్ కుమార్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు, ఉత్సవ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# యువతలో స్నేహం, ఐక్యతను పెంపొందించేవి క్రీడలు

- మల్కీజుగుడలో ఎంపియల్ సీజన్ -3 క్రికెట్ టోర్నమెంట్
- గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం

యాచారం, మే 26 (ప్రజాజ్యోతి):
గ్రామీణ క్రీడాకారులను క్రీడల్లో ప్రోత్సహించడం వల్లే వారిలోని క్రీడా ప్రతిభా నైపుణ్యాలను వెలికి తీయవచ్చని తాజా మాజీ సర్పంచ్ చీర యాదమ్మ, ఎంపీటీసీ దేరంగుల శారద శంకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్కీజుగుడలో ఎంపీ ఎల్ సీజన్ -3 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ముగిసింది. బ్లాక్ పాంథర్స్ జట్టు ప్రథమ బహుమతి గెలుచుకోగా ద్వితీయ బహుమతి పోచమ్మ జట్టు గెలుచుకుంది. గెలుపొందిన విజేతలకు తాజా మాజీ సర్పంచ్ మొదటి బహుమతిగా రూ. 15 వేలు, షీల్డ్



అందజేయగా ఎంపీటీసీ ద్వితీయ బహుమతిగా రూ.7 వేలు, షీల్డ్ ను అందజేశారు. వారు మాట్లాడుతూ యువతలో స్నేహభావం ఐక్యతను పెంపొందించేవి క్రీడలేనని చదువుతోపాటు క్రీడల్లో మరింత రాణించాలని అన్నారు. యువత క్రీడల్లో రాణించేలా తమ సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చీర శేఖర్, బోడ అబ్బయ్య, వరికుప్పల ఎల్లయ్య, రాజు, వరికుప్పల కొండల్, అచ్చన శ్రీశైలం ఇతరులతోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967